



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 90 | ది. 8-7-2026 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 90 | Date : 8-7-2026 | Wednesday | Pages : 8 | Rs.1/- |


# రూ.9,076 కోట్ల పెట్టుబడులు
# 10,531 ఉద్యోగాలకు అవకాశం

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన 19వ ఎస్ఐపీబీ సమావేశం



**అమరావతి,జూలై 7 (వార్తాప్రభ) :** రైతు కుటుంబాలకు అదనపు ఆదాయం సమకూర్చేలా, ఎంట్రప్రెన్యూర్లుగా ఎదిగేందుకు దోహదం చేసేలా పారిశ్రామికీకరణ జరగాలని... ఆ దిశగా పెట్టుబడులను ఆకర్షించాలాని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా భవిష్యత్‌లో పెరిగే ఇథనాల్ డిమాండ్‌ను అందిపుచ్చుకోవాలని చెప్పారు. ఇథనాల్ బ్లెండింగ్ 40 శాతానికి పెంచితే... మొక్కజొన్న రైతులకు అదనపు ఆదాయం వస్తుందన్నారు. ఇథనాల్ తయారీ రంగంలో వచ్చే అన్ని పెట్టుబడులను ప్రోత్సహించాలన్నారు. పెట్రోలు, డీజిల్‌లో మిక్స్ చేసేందుకు ఇథనాల్ భారీగా అవసరం కానుందన్నారు. ఇథనాల్, మీథేన్, ఏవియేషన్ ఫ్యూయల్‌కు సంబంధించి పాలసీ తీసుకురావాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. సంపద సృష్టి, సర్క్యులర్ ఎకానమీ అనేది ప్రభుత్వ విధానం అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను పెద్దఎత్తున ప్రోత్సహించాలని నిర్దేశించారు. సచివాలయంలో మంగళవారం 19వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశాన్ని ముఖ్యమంత్రి నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం 11 ప్రాజెక్టులకు సంబంధించి రూ.9,076.11 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. దీంతో 10,531 ఉద్యోగాలు రాష్ట్రానికి రానున్నాయి.

**100 ఎక్స్‌పీరియన్స్ సెంటర్ల ఏర్పాటు లక్ష్యం..** 'పర్యాటకరంగంలో అపార అవకాశాలు ఉన్నాయి. తిమ్మమ్మ మర్రిమాను సహా రాష్ట్రవ్యాప్తంగా 100 టూరిస్ట్ స్పాట్‌ల దగ్గర ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు ఏర్పాటు చేయాలి. పోలవరం, దిండి, గండికోట, కంబం చెరువు, లంబసింగి లాంటి ప్రాంతాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి. లంబసింగి, అరకు సమీపంలో రిసార్ట్ ఏర్పాటుకు జిందాల్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేస్తోంది. ఏటికొప్పాక, కొండపల్లి , ధర్మవరం, మంగళగిరి, ఉప్పాడ, పొందూరు కళారూపాల్ని కూడా తీర్చిదిద్దాలి. ఇందుకోసం వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలి. నేచర్, వాటర్, అమ్యూజ్మెంట్ పార్కులను అనుసంధానించాలి. సూర్యలంక మాస్టర్ ప్లాన్ త్వరితగతిన రూపొందించాలి. కుప్పంలో కంగుంది కోట, చిత్తూరు జిల్లాలో ఎలిఫెంట్ సఫారీ వంటివి అభివృద్ధి చేయాలి. ముఖ్యంగా పర్యాటక రంగం నుంచి జీఎస్‌డీపీకి వాటా పెరిగేలా చూడాలి.' అని ముఖ్యమంత్రి చెప్పారు. మరోవైపు రాష్ట్రంలో పర్యాటకరంగ అభివృద్ధికి అవసరమైన హోటల్ గదులు పెద్దఎత్తున వస్తున్నాయని సీఎం అన్నారు. 2024లో 4,390 హోటల్ రూములు ఉంటే... ఈ రెండేళ్లలో 9,364 హోటల్ రూముల నిర్మాణానికి అనుమతులు ఇచ్చామన్నారు. దీంతో రాష్ట్రంలో 13,753 హోటల్ రూములు అందుబాటులోకి వస్తుండగా... దీనికి కృషి చేసిన అధికారులకు సీఎం అభినందనలు తెలిపారు.

**సోలార్ సెల్స్ తయారీలో అగ్రగామి కావాలి..** రెన్యువబుల్ ఎనర్జీ విస్తృతం కావడంతో సోలార్ సెల్స్ తయారీ పరిశ్రమలను ఆహ్వానించాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. సోలార్ సెల్స్‌లో ఏపీ అగ్రగామిగా నిలవాలన్నారు. ఇంకా ఏర్పాటు చేయాల్సిన 38 ఎంఎస్ఎంఈ పార్కులను త్వరితగతిన ప్రారంభించాలని నిర్దేశించారు. రైల్వే టెర్మినల్స్‌కు ఎంఎస్ఎంఈ పార్కులను ఇంటిగ్రేట్ చేయాలన్నారు. లాజిస్టిక్స్ యూనివర్సిటీ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లతో యువతకు ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయ్యే పరిశ్రమలకు గ్రీన్ ఎనర్జీ వినియోగించేలా చూడాలన్నారు. బీపీసీఎల్, ఆమ్కా ప్రాజెక్టులు త్వరగా గ్రౌండింగ్ అయ్యేలా సంప్రదింపులు జరపాలన్నారు. రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశానికి మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, దుర్గేష్, సీఎస్ సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## చేతి కళను మాత్రమే కాదు...
# కళాకారుడి జీవితాన్నీ స్పృశించిన పవన్ కళ్యాణ్

- రెండు గంటల పర్యటన... వేలాది హస్తకళాకారుల్లో కొత్త భరోసా
- కళావేదికలో మానవీయ నాయకత్వం... హస్తకళాకారులతో మమేకమైన ఉప ముఖ్యమంత్రి

**విజయవాడ,జూలై 7 (వార్తాప్రభ) :** ఒక్కో చేతిలో ఒక కళ... ఆ కళ వెనుక ఒక కుటుంబం... ఆ కుటుంబం వెనుక ఎన్నో ఆశలు, మరెన్నో ఆవేదనలు. చెక్కకు ప్రాణం పోసే వారు... మట్టికి రూపం ఇచ్చే వారు... లోహానికి అందాన్ని అద్దే వారు... రంగుల్లో సంస్కృతిని నిలబెట్టే వారు... మగ్గం శబ్దంలో జీవన సంగీతాన్ని వెతికే వారు... వీరంతా కేవలం హస్తకళాకారులు కాదు... మన సంస్కృతికి ప్రాణం పోసే సజీవ శిల్పులు. అలాంటి కళాకారుల మధ్యకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెళ్లినప్పుడు, అది ఒక ప్రభుత్వ కార్యక్రమంగా ముగిసిపోలేదు. కళను సృష్టించే చేతులను, ఆ చేతుల వెనుక ఉన్న జీవితాలను అర్థం చేసుకునే ఒక ఆత్మీయ ప్రయాణంగా నిలిచింది. విజయవాడ అంబేద్కర్ కళావేదికలో మంగళవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ హస్తకళా మహోత్సవం--2026లో అడుగుపెట్టిన తొలి క్షణం నుంచి చివరి వరకు ఆయన గడిపిన క్షణాలు ఎంతో విలువైనవిగా మారాయి. పవన్ ప్రతి స్టాల్‌ను సందర్శించారు. కళాఖండాలను చూసి ముందుకు వెళ్లిపోలేదు. వాటిని రూపొందించిన కళాకారులను పలకరించారు. వారి జీవన విధానం గురించి తెలుసుకున్నారు. ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కో కళాఖండం వెనుక ఎంత శ్రమ దాగి ఉందో, ఎంత సమయం పడుతుందో, ఎంత ఆదాయం వస్తుందో ఆసక్తిగా తెలుసుకున్నారు. "మీ పిల్లలు ఏమి చదువుతున్నారు...?", "వారికి చదువులో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయి...?", "ఇంట్లో పెద్దల ఆరోగ్యం ఎలా ఉంది...?", "ప్రభుత్వం మీ కోసం ఇంకా ఏమి చేయాలి...?" అంటూ ఆయన అడిగిన ప్రతి ప్రశ్నలో ఒక ప్రజాప్రతినిధి కంటే ఒక కుటుంబ సభ్యుడి ఆప్యాయత కనిపించింది. కళాకారులు చెప్పిన ప్రతి మాటను ఓపికగా విన్నారు. సమస్యలను నమోదు చేయించారు. వెంటనే సంబంధిత అధికారులను పిలిచి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సంక్షేమం అంటే కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వారి కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. చేతివృత్తిదారుల ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని పేర్కొంటూ



రాష్ట్రవ్యాప్తంగా హస్తకళాకారులకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సేవలు అందించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రోజంతా చేతులతో శ్రమించే కళాకారుల ఆరోగ్యం బాగుంటేనే వారి కళ కూడా చిరకాలం నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రదర్శనలో ఉన్న ప్రతి ఉత్పత్తిని ఎంతో నిశితంగా పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి, లేపాక్షి ఉత్పత్తుల ప్యాకేజింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రపంచ మార్కెట్‌లో పోటీపడాలంటే నాణ్యమైన ఉత్పత్తితో పాటు ఆధునిక ప్యాకేజింగ్, ఆకర్షణీయమైన బ్రాండింగ్, సమర్థవంతమైన మార్కెటింగ్ కూడా అవసరమని సూచించారు. సంప్రదాయ కళలకు ఆధునిక వ్యాపార దృక్పథాన్ని జోడిస్తే హస్తకళలకు కొత్త మార్కెట్లు లభిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ పర్యటనలో అత్యంత విశేషమైన అంశం... ఉప ముఖ్యమంత్రి ప్రదర్శనలో దాదాపు మూడున్నర గంటలపాటు గడపడం. ఇది ఒక సాధారణ అధికారిక సందర్శన కాదు. ఒక్కో స్టాల్ వద్ద ఆగి, ఒక్కో కళాకారుడితో మాట్లాడి, ప్రతి అంశాన్ని స్వయంగా పరిశీలించడానికి ఆయన కేటాయించిన సమయం హస్తకళల పట్ల ఆయనకున్న గౌరవాన్ని ప్రతిబింబించింది. సాధారణంగా ఇలాంటి కార్యక్రమాల్లో కొద్దిసేపు పాల్గొని వెళ్లిపోవడం ఆనవాయితీ. కానీ పవన్ కళ్యాణ్ మాత్రం కళాకారుల మధ్యే ఉండి, వారితో మమేకమై, వారి జీవితాలను అర్థం చేసుకునే ప్రయత్నం చేశారు.

# ఆరు నెలల్లో అగ్రి గోల్డ్ బాధితులకు సంపూర్ణ న్యాయం

- వైసీపీ హయాంలో అగ్రిగోల్డ్ ఆస్తుల పత్రాలు ధ్వంసం
- భూముల రికార్డులు నాశనం చేశారు
- సీఐడీ దగ్గరున్న హార్డ్ డిస్క్‌లు సైతం మాయం
- అగ్రిగోల్డ్ వల్ల నష్టపోయిన ప్రతి ఒక్క బాధితుడికి అండగా ఉంటాం
- ఆస్తుల పరిరక్షణకు జియో ట్యాగింగ్
- ప్రతి 15 రోజులకోసారి మంత్రుల కమిటీ సమీక్ష
- అగ్రిగోల్డ్ సమస్యపై మంత్రుల సబ్ కమిటీ భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**అమరావతి,జూలై 7 (వార్తాప్రభ) :** 'అగ్రిగోల్డ్ వల్ల నష్టపోయిన ప్రతి బాధితుడికి న్యాయం జరగాలి. వచ్చే ఆరు నెలల్లో ఓ ప్రణాళిక ప్రకారం న్యాయపరమైన అన్ని అంశాలను పరిష్కరించుకొని డిపాజిటర్ల డబ్బులు తిరిగి చెల్లించేలా ముందుకు వెళ్తున్నాం. అగ్రిగోల్డ్ సమస్యల పరిష్కారానికి ఓ ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసేందుకు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ తీసుకున్నారు. కోర్టు ఆదేశాలను అనుసరించి, వచ్చే ఆరు నెలల్లో అగ్రిగోల్డ్ ఆస్తులను అమ్మి డిపాజిటర్లందరికీ న్యాయం చేస్తామని అగ్రిగోల్డ్ పై క్యాబినెట్ మంత్రుల సబ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖామాత్యులు, జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ చెప్పారు. మంగళవారం సచివాలయంలో అగ్రిగోల్డ్ సమస్య పరిష్కారం కోసం నియమించిన మంత్రుల క్యాబినెట్ సబ్ కమిటీ భేటీ జరిగింది. హోంశాఖ మంత్రి అనిత , రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ , వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యప్రసాద్ (వీడియో కాన్ఫరెన్స్ ద్వారా) లతో కలిసి మనోహర్ అగ్రిగోల్డ్ సమస్యలపై చర్చించారు. ప్రస్తుత కేసు పరిస్థితి, ఆస్తుల వేలం, ఇంకా ఎంత మంది బాధితులకు చెల్లింపులు జరగాలి, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లే అంశాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రుల బృందానికి తెలియజేశారు. భేటీ అనంతరం నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ "ఎన్నికల సమయంలో అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకునేలా ముందుకు వెళ్తున్నాం. న్యాయపరమైన అంశాలు, చట్టం పరిధిలోని విషయాలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకొని, ప్రతి బాధితుడికీ సొమ్ములు తిరిగి చెల్లించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. గత ప్రభుత్వంలో డిపాజిటర్ల వేదనను పట్టించుకోలేదు. గత వైసీపీ ప్రభుత్వం న్యాయపరమైన చిక్కులను మరింత జటిలం చేసింది. అగ్రిగోల్డ్ లో ఎందరో బాధితులు.. బిడ్డల పెళ్లిళ్లు, చదువులు ఇతర అవసరాల కోసం డిపాజిట్ చేసిన సొమ్ములకు వైసీపీ పాలకులు సమాధానం చెప్పలేదు.

**అగ్రిగోల్డ్ ముసుగులో వైసీపీ భారీ అవినీతి..** అగ్రిగోల్డ్ ఆస్తులను గత వైసీపీ ప్రభుత్వం పరిరక్షించడం మాట దేవుడెరుగు... కనీసం ఆస్తుల పత్రాలను కూడా రక్షించలేదు. ఆస్తుల గుర్తింపు, సర్వే నంబర్ల నిర్ధరణ కూడా చేయలేదు. వైసీపీ ప్రభుత్వశీ 5 సంవత్సరాల్లో అగ్రిగోల్డ్ భూముల రికార్డులన్నీ ధ్వంసం చేశారు. ఆఖరికి సీఐడీ అధికారుల వద్ద ఉన్న హార్డ్ డిస్కులను కూడా మాయం చేశారు. ఆస్తులపై వైసీపీ పెద్దలు పెద్ద అవినీతి కుంభకోణం చేశారు. డిపాజిటర్లకు ఇచ్చిన రూ.882 కోట్లలో కూడా వైసీపీ నాయకులు తప్పుడు పేర్లతో స్వాహా చేయాలని చూశారు.

# అర్హులందరికీ పక్కా గృహాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

-రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహనిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి



**అమరావతి,జూలై 7 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ పక్కా గృహాలు అందించే లక్ష్యంతో ఈప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర సమచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి స్పష్టం చేశారు. పేదలకు పక్కా గృహాలు అందించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా అవసరమైన బడ్జెట్ కేటాయింపులు చేయడంతో పాటు కేంద్రం నుంచి అధిక నిధులు సాధించి వారి సొంత ఇంటి కల నిజం చేయడానికి శ్రాయశక్తులా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఏపి సచివాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 2014-19 మధ్య మొత్తం 13,04,516 ఇళ్లు మంజూరు చేస్తే 10వేల 194 కోట్ల రూ.లు ఖర్చు చేసి 8,04,853 ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు.అందరికి ఇళ్లు అందించాలన్న ఏకైక లక్ష్యంతో ఆనాడు రూ.10వేల కోట్లకు పైగా నిధులు ఖర్చు చేశారని గుర్తుచేశారు.అంతేకాకుండా ఎస్సీ,ఎస్టీ, బీసీలు ఇళ్ల నిర్మాణంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ. 712.83 కోట్లు అదనపు ఆర్థిక సాయం అందించారన్నారు.ఎస్సీ, ఎస్టీలకు ఇంటికి రూ.50వేల చొప్పున, ఆదివాసి గిరిజనులకు ఇంటికి రూ.75వేల చొప్పున అందించి వారికి చేయుత నివ్వడం జరిగిందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. గత ప్రభుత్వం పాలనలో పరిశీలిస్తే 18లక్షల 61వేల గృహాలు మంజూరు చేయగా ఆ ప్రభుత్వ పాలన పూర్తయ్యే నాటికి అనగా 2024 మే 31 నాటికి 9వేల 588 కోట్ల రూ.లు ఖర్చు చేసి కేవలం 6లక్షల 70వేల 636 ఇళ్లను మాత్రమే పూర్తి చేయగలిగారని మంత్రి పార్థ సారధి పేర్కొన్నారు.అన్నింటికన్నా అన్యాయం చంద్రబాబు ప్రభుత్వంలో ఇళ్లు మంజూరై అయి స్వంత నిధులతో ఇంటి నిర్మాణాలు చేపట్టిన 4లక్షల 36వేల 907 మంది లబ్ధిదారుల ఇళ్లను నిర్ధాక్ష్యణ్యంగా రద్దు చేసిన గత ప్రభుత్వం పేద లబబ్ధిదారులకు తీరని అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి స్థలాల పంపిణీకి సంబంధించి గత ప్రభుత్వ కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో 1.50 సెంట్లు,పట్టణ ప్రాంతాల్లో 1 సెంటు వంతున మహిళా లబ్దిదారుల పేరిట రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల 29వేల 450 ఇంటి స్థలాలు పంపిణీ చేయగా వాటిలో 7లక్షల 89వేల 550 మందికి గృహాలు మంజూరు చేయగా ఇంకా 12లక్షల 39వేల 900 ఖాళీ స్థలాల్లో ఇళ్లు మంజూరు చేయాల్సి ఉందని మంత్రి పార్థసారథి తెలిపారు. 2024 తరువాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పక్కాగృహాల నిర్మాణాలను వేగవంతం చేసిందని మంత్రి పార్థసారథి చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి కేంద్రానికి పంపించి మంజూరు చేయించుకోవడం జరిగిందని అన్నారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకంలో భాగంగా 57,600 గృహాలు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథకంలో భాగంగా 684 ఇళ్లు, పీఎం-జనమన్ క్రింద 28,430 ఇళ్లు మొత్తం 86,714 ఇళ్లు మంజూరయ్యాయని హర్షం వ్యక్తం చేశారు.ఈప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు పిఎంఏవై అర్బన్,గ్రామీణ మరియు పియం జన్ మన్ పథకాల కింద 2వేల 102 కోట్ల రూ.లు ఖర్చు చేసి 4లక్షల 56వేల 536 ఇళ్ళను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.పక్కా గృహాల నిర్మాణం కోసం అర్హులైన లబ్ధిదారుల నుండి ప్రభుత్వం దరఖాస్తులు కోరగా దాదాపు 10,42,199 దరఖాస్తులు అందాయన్నారు.స్క్రూటినీ అనంతరం నిబంధనల మేరకు 9.50 లక్షల మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందన్నారు.వీటిలో మొదటి విడతగా కేంద్రం 74,812 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు.భవిష్యత్తులో అర్హుల సంఖ్యను బట్టి కేంద్రం నుండి పెద్ద సంఖ్యలో ఇళ్లను మంజూరు చేయిస్తామని హామి ఇచ్చారు. పీఎంఏవై అర్బన్ 2.0 పథకానికి యూనిట్ ధర రూ. 2.50 లక్షలుగా నిర్ధారించడం జరిగిందని మంత్రి తెలిపారు.ఇందులో రూ.1.50 లక్షలు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం రూ.1లక్ష అందించనున్నాయన్నారు.అంతేకాకుండా అవసరమైతే ఎస్ హెచ్ జి గ్రూప్ లో సభ్యులైన లబ్ధిదారులు బ్యాంకుల నుండి ఆర్థిక సహాయం పొందవచ్చన్నారు.అలాగే అదనంగా స్వచ్ఛభారత్ మిషన్ నుండి మరుగుదొడ్ల నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందించడానికి గృహ నిర్మాణ శాఖ కసరత్తు చేస్తుందన్నారు.అర్బన్ హౌసింగ్ పథకంలో ఇప్పటి వరకు 5801 ఇళ్లు పూర్తి చేయడంతో పాటు రూ.178.95 కోట్లు ఖర్చు చేశామన్నారు.పీఎంఏవై గ్రామీణ పథకంలో భాగంగా యూనిట్ ధర రూ. 2.39 లక్షలుగా నిర్ధారించడం జరిగిందన్నారు.ఇందులో రూ. 72వేలు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం రూ.48వేలు అందిస్తున్నాయన్నారు.అంతేకాకుండా రూ.80 వేలు వడ్డీ లేని రుణాలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.అలాగే ఎన్ఆర్ఈజీఎస్ క్రింద రూ.39 వేలు అందిస్తున్నామన్నారు. స్వర్ణ గ్రామం,వార్డుల్లో పనిచేసే 370 మంది ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖకు కేటాయించడంతో గృహ నిర్మాణాలు మరింత వేగవంతం అవుతాయని మంత్రి హర్షం వ్యక్తం చేశారు.సిబ్బంది కేటాయింపుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు మంత్రి పార్థసారథి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఉద్యోగుల వినతులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం
- ఏపీ ఎన్‌జీజీవో నాయకులతో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ,జూలై 7 (వార్తాప్రభ) :** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని.. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ప్రస్తావించిన అంశాలను సానుకూల దృక్పథంతో పరిశీలించి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లకు సంబంధించిన పలు సమస్యలు, డిమాండ్లపై ఏపీ జే ఏ సి జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు జే ఏ సి నాయకులు మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశను కలెక్టరేట్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జే ఏ సి జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వేతన సవరణ కమిషన్ (పీఆర్సీ) నియామకం, మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించడం, హెల్త్ కార్డుల అమలు, సరెండర్ లీవ్, డీఏ, పీఆర్సీ బకాయిల విడుదల, సీపీఎస్‌కు బదులుగా ఓపీఎస్ అమలు, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, పెన్షనర్ల బకాయిల చెల్లింపు, అదనపు క్వాంటం పెన్షన్ పునరుద్ధరణ తదితర అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై కొంత మేరకు సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని ఉద్యోగులకు సంబంధించి 27 వేల కోట్ల బకాయిలు చెల్లిచడం జరిగిందని మెమో-57 ప్రకారం 2004కు ముందు నోటిఫికేషన్ పొందిన పోస్టులపై నియమితులైన సుమారు 11 వేల మంది ఉద్యోగులకు సీపీఎస్ స్థానంలో ఓపీఎస్ అమలు , ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల విద్యాసంస్థలు, సొసైటీలలో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచడం ఉద్యోగులకు ఎంతో మేలు చేసిన నిర్ణయమని పేర్కొన్నారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరుతూ తమ వినతులను వివరించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించి తన పరిధి లో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ప్రస్తావించిన అంశాలను పరిశీలించి సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు, విధానాలకు అనుగుణంగా వినతులను పరిశీలనకు పంపిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల అమలు ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు కలసి కృషి చేద్దామని అన్నారు కలెక్టర్ లక్ష్మీశను కలిసిన వారిలో జిల్లా జేఏసీ ఛైర్మన్ డి.సత్యనారాయణరెడ్డి, సెక్రటరీ సయ్యద్ ఖాసిం, కో ఛైర్మన్ పి.రమేష్, వైస్ ఛైర్మన్ జి.నారాయణరావు, స్టేట్ సెక్రటరీ ఎం.డి.జానీపాషా, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జి.రామకృష్ణ, కోశాధికారి బి.సతీష్ కుమార్, జాయింట్ సెక్రెటరీ సుందరయ్య, విష్ణువర్ధన్ రావు, క్షమా బేగం, ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు వీవీ ప్రసాద్, నగర శాఖ కో-ఛైర్మన్ ఎస్‌కే నజురుద్దీన్, డిఎస్ఎన్ శ్రీనివాస్, కాశీం సాహెబ్, కె.శివ శంకర్, సిహెచ్ శ్రీదేవి, బీవీ.రమణ, వి.సాయిరాం, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ప్లేట్లు పంపిణీ చేసిన కేఎల్ఎన్ చారిటబుల్ ట్రస్ట్



**నందిగామ,జూలై 7 (వార్తాప్రభ) :** కె.ఎల్.ఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సెక్రెటరీ కుంచం విజయలక్ష్మి పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ నందు పిల్లలకు మధ్యాహ్నం భోజనం చేయుటకు ఉచితముగా 100 ప్లేట్లు బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. విజయలక్ష్మి మాట్లాడుతూ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సెక్రటరీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కె ఎల్ ఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లక్ష్మీనారాయణ, సెక్రటరీ విజయలక్ష్మి, హై స్కూల్ అధ్యాపకులు శ్రీధర్ మరియు అనుమోలు వెంకట శ్రీనివాసరావు, మారం సత్యనారాయణ, నకరికంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల జాతీయ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం : కాకినాడ సహాయ సంచాలకులు ఏవై శ్రీనివాస్



**కాకినాడ,జూలై 7 (వార్తాప్రభ) :** కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని దివ్యాంగుల సాధికారత శాఖ ప్రతిష్ఠాత్మకంగా అందించే "దివ్యాంగుల సాధికారత జాతీయ పురస్కారాలు -- 2026" కొరకు అర్హులైన వ్యక్తులు, సంస్థల నుండి ఆన్‌లైన్ ద్వారా నామినేషన్లు ఆహ్వానిస్తున్నట్లు కాకినాడ జిల్లా విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల ఉ వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఎవై. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం, సాధికారత, సమగ్రాభివృద్ధికి విశేష కృషి చేసిన వారిని సత్కరించేందుకు భారత ప్రభుత్వం ఈ అత్యున్నత పురస్కారాలను అందజేస్తోందని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగత ప్రతిభ (Individual Excellence), దివ్యాంగుల సాధికారతకు కృషి చేస్తున్న సంస్థలు (Institutions) అనే విభాగాలలో ఈ నామినేషన్లను స్వీకరిస్తున్నారు. చివరి తేదీ: ఆన్‌లైన్ దరఖాస్తులను 31 జూలై, 2026 లోపు సమర్పించాల్సి ఉంటుంది. అధికారిక రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ (Rashtriya Puraskar Portal) ద్వారా మాత్రమే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. అర్హతలు, మార్గదర్శకాల పూర్తి వివరాలు ఈ పోర్టల్‌లోనే అందుబాటులో ఉన్నాయి.?కాకినాడ జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ఈ పురస్కారాల గురించిన సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని, అర్హులైన అభ్యర్థులు, సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ కోరినట్లు సహాయ సంచాలకులు తెలిపారు.

## మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్న శాప్ చైర్మన్ రవి నాయుడు



**మోపిదేవి/అవనిగడ్డ,జూలై 7 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా మోపిదేవిలో వేంచేసియున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ అనిమిని రవి నాయుడు మంగళవారం దర్శించుకున్నారు. రవి నాయుడు స్వామి వారి నాగపుట్ట లో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు రవి నాయుడును ఆలయ మర్యాదలతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట స్థానిక టిడిపి శ్రేణులు ఉన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**తిరువూరు,జూలై 7 (వార్తాప్రభ) :** ప్రభుత్వ జూని యర్ కళాశాల ప్రాంగణంలో పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రూరల్ డీసీపీ లక్ష్మీనారాయణ ప్రధాన వక్తగా హాజరై గతంలో ఇళ్లలో, షాపు ల్లో దొంగతనాలకు పాల్పడి నగదు దోచు కెళ్లేవారని, కానీ ఈ రోజున ఫోన్లు ద్వారా ప్రజల ఖాతాలోని సొమ్మును నేరగాళ్లు కాజేస్తున్నారని చెప్పారు. ఉన్నతాధికారుల దగ్గర్నుండి సామాన్యుడి వరకు ఈ నేరగాళ్ల బారినపడి లక్షల్లో సొమ్మును పోగొట్టుకుం టున్నారని వివరించారు. దీనికి ప్రధాన కారణం గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ కు మేము బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామని లేదా ఇన్కమ్ టాక్స్ నుండి ఫోన్ చేస్తున్నామని, మీ ఫోన్ కు వచ్చిన ఓటీపీని చెప్పమని అడుగుతున్నారని, చాలా మంది ఓటిపి చెప్పి తమ బ్యాంకు ఖాతాలోని డబ్బు పోగొట్టుకుంటున్నారని తెలిపారు. దీంతోపాటు సోషల్ మీడియాలో వచ్చే వీడియో గేమ్ లని ఓపెన్ చేసిన మన ఖాతాల్లో డబ్బులు లను సైబర్ నేరగాళ్లు కాజేస్తున్నారని వివరించారు. అటువంటి ఫోన్లు వస్తే వెంటనే రిజెక్ట్ చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన "సైబర్ అవేర్నెస్ ప్రచార రథం" ను ప్రారంభించారు. ఈకార్యక్ర మంలో మైలవరం ఏసీపీ శ్రీ రామచంద్రరావు, సీఐ కె.గిరి బాబు, తిరువూరు ఎస్ఐలు వై.వి. శతకర్ణి, ఎవి. కృష్ణారెడ్డి, టి. గౌరిశ్వరి, పోలీసు సిబ్బం ది, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలపై ఎమ్మెల్యే కు వినతి



**అమలాపురం,జూలై 7 (వార్తాప్రభ) :** రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జేఏసీ చైర్మన్ మాధవరపు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ ఎస్.ఎన్. మునేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా జేఏసీ కార్యవర్గ సభ్యులు, జిల్లా ఎన్ జి ఓ కార్యవర్గ సభ్యులు అమలాపురం శాశన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు ను కలిసి ఉద్యోగుల పలు డిమాండ్లపై వినతిపత్రం సమర్పించి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి వెంటనే పి.ఆర్.సి కమీషన్ వేసి ఐ.ఆర్ ప్రకటన, పెండింగ్ లో ఉన్న డి.ఏలు వెంటనే విడుదల చేయించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ సెక్రటరీ జనరల్ జిల్లా ఎన్ జి జి ఓ కార్యదర్శి కోలా కృష్ణ, అసోసియేట్ అధ్యక్షులు మోటూరి రామారావు, కోశాధికారి సురేష్ సింగ్,జేఏసీ కోశాధికారి ఎన్.వి రామారావు, ఆర్గనైసింగ్ సెక్రటరీ ఎం. శ్రీనివాసరావు,సంయుక్త కార్యదర్శిలు డి.రామకృష్ణ, డి. పృద్విరాజు,అమలాపురం యూనిట్ అధ్యక్షులు నిమ్మకాయల శ్రీనివాస్, కార్యదర్శి . పి కోదండరామయ్య, ఉపాధ్యక్షులు ఏ.రంగారావు, సంయుక్త కార్యదర్శి సీతారామరాజు, కె. బోస్, ఎస్టియు జిల్లా అధ్యక్షులు పి . దొరబాబు, కో చైర్మన్ కె.కళ్యాణ్ బాబు ఎస్టియు ఉపాధ్యక్షులు ఎస్ .సత్య పల్లంరాజు, పెన్షనర్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్ సి హెచ్. కృష్ణమూర్తి, కార్యదర్శి కే వి వి నాయుడు,ఆర్గనైసింగ్ సెక్రటరీ కె. శ్రీనివాస్, సతీష్, పి.వి గోపాలం, ఎం టివి సుబ్బారావు, కె. రత్నసాగర్,శ్రీమతి మెహబూబ్ షహీరా, శ్రీమతి శిష్ట నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో జనసేన బలోపేతానికి చర్యలు : ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్,జూలై 7 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ నియోజకవర్గంలో జనసేన బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగా 3,500 మందితో జనసేన నాయకుల నుండి దరఖాస్తులు సేకరిస్తున్నామని ఎమ్మెల్యే పంతం నానాజీ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నన్ను చంపేస్తామని బెదిరింపు కాల్స్ వస్తున్నాయని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో వ్యవస్థలన్నింటినీ నాశనం చేసిందని ఆరోపించారు. వైసీపీ పార్టీ హయాంలో "క్రైమ్‌ను లీగల్" చేసి అరాచక శక్తులను పెంచి పోషించారన్నారు. జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సుదీర్ఘ రాజకీయ ప్రస్థానానికి పునాదులు వేసుకుంటున్నారని భవిష్యత్తులో సీఎం స్థానాన్ని అధిరోహిస్తారని జోస్యం చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలస్ కనుసన్నల్లోనే కుట్రలు జరుగుతున్నాయని అందులో భాగంగా.. మతాలు మధ్య చిచ్చు పెట్టే. వారు ఎక్కువ అయ్యారన్నారు. ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన 'రావణ్' అనే వ్యక్తి వెనుక తాడేపల్లి ప్యాలెస్ (వైఎస్ జగన్ నివాసం) హస్తం ఉందని తమకు ఇంటెలిజెన్స్ సమాచారం ఉందన్నారు. అసలు హిందూ ధర్మంలో 'రావణుడు' అనే పేరు ఎవరూ పెట్టుకోరని, ఆ పేరులోనే అతను ఎలాంటి వాడో అర్థమవుతుందన్నారు. సమ్మక్క-సారక్క వంటి పవిత్రమైన మేజార్టీ వర్గాల సంఘాలను, హిందూ ధర్మాన్ని కించపరిచేలా గత రెండు నెలలుగా వీరంతా పెద్ద కుట్ర ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. దేశద్రోహ చర్యలకు పాల్పడిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేస్తే, వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా "హే రామ్" అంటూ స్పందించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సొంత తల్లిని, చెల్లిని ఇంటి నుండి గెంటేసిన వ్యక్తికి "హే రామ్" అనే అర్హత జగన్‌కు లేదన్నారు. వైసీపీ పార్టీ హయాంలో డాక్టర్ సుధాకర్, ఇతర దళితులు పైన దాడి జరిగినా ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై , జడ శ్రవణ్ పార్టీ ఏమైందో ఆ విషయాలపై గానీ జగన్ ఎప్పుడైనా సమాధానం చెప్పారా అని ప్రశ్నించారు. వైసిపి హయాంలో సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థల ప్రతిష్టను కూడా నాశనం చేసిన ఘనత దక్కుతుందన్నారు. తనకు కొద్ది రోజులుగా గుర్తుతెలియని వ్యక్తుల నుండి ప్రాణభీతి కలిగిస్తూ, చంపేస్తామంటూ అనేక బెదిరింపు కాల్స్ వస్తున్నాయని అన్నారు. ఇప్పటిదాకా పార్టీ నిర్మాణ పనుల్లో, వేరే పనుల్లో మునిగి ఉండి వీటిపై దృష్టి పెట్టలేదని,ఇలాంటి అరాచక శక్తులను ఒక్కొక్కరినీ ఏరిపారేసామన్నారు. మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి విచ్చలవిడి ధన బలంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. పవన్ కళ్యాణ్ ఫ్యామిలీని టార్గెట్ చేస్తూ పాత క్లిప్పింగులను సోషల్ మీడియాలో తిప్పుతున్నారు.."ఆ పాత క్లిప్పింగులు మళ్ళీ సోషల్ మీడియాలో రిపీట్ కావద్దని, మరోసారి పవన్ కళ్యాణ్ కుటుంబంపై మాట్లాడితే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నోటి క్యాన్సర్‌ను ముందుగానే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చు..

### -ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ జి. దేవి మానస




**విజయవాడ,జూలై 7 (వార్తాప్రభ) :** నోటి క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చాలా మందిలో పూర్తిగా నయం చేయడం సాధ్యమవుతుందని ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ జి. దేవి మానస తెలిపారు. భారతదేశంలో ఎక్కువగా కనిపించే క్యాన్సర్లలో నోటి క్యాన్సర్ ఒకటని, దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. వాసవ్య నర్సింగ్ హోంలో డాక్టర్ సమరం అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ఆరోగ్య సదస్సులో "నోటి క్యాన్సర్" అంశంపై ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెదవులు, నాలుక, చిగుళ్లు, చెంపల లోపలి భాగం, నోటి పైభాగం లేదా నోటి అడుగు భాగంలో ఏర్పడే క్యాన్సర్‌ను నోటి క్యాన్సర్‌గా పేర్కొంటారని చెప్పారు. దీనిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందన్నారు. సిగరెట్, బీడీ, గుట్కా, జర్దా, ఖైనీ, పాన్ మసాలా వంటి పొగాకు ఉత్పత్తులు వినియోగించే వారిలో నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం అధికంగా ఉంటుందని, మద్యపానం కూడా ఆ ప్రమాదాన్ని మరింత పెంచుతుందని తెలిపారు. నోటి పరిశుభ్రత లోపించడం, పదునైన లేదా పాడైన పళ్ల వల్ల తరచూ గాయాలు కావడం, సరిగా అమరని కట్టుడు పళ్లు, పోషకాహార లోపం, కొన్ని వైరస్‌ల ఇన్‌ఫెక్షన్లు కూడా ఈ వ్యాధికి కారణమవుతాయని వివరించారు. నోటిలో రెండు వారాలకు మించి మానని పుండు, తెలుపు లేదా ఎరుపు రంగు మచ్చలు, నాలుక లేదా చెంపలో గడ్డ, నమలడం లేదా మింగడంలో ఇబ్బంది, నోరు పూర్తిగా తెరవలేకపోవడం, మెడలో గడ్డ వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే దంత వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. ప్రారంభ దశలో చాలామందికి నొప్పి ఉండదని, అందువల్ల నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నోటి క్యాన్సర్‌ను నిర్ధారించేందుకు అవసరమైతే బయాప్సీ, స్కానింగ్ వంటి పరీక్షలు నిర్వహించి వ్యాధి దశను బట్టి శస్త్రచికిత్స, రేడియేషన్, కీమోథెరపీతో పాటు అవసరమైతే ఆధునిక లక్ష్యిత చికిత్సలు అందుబాటులో ఉన్నా యని తెలిపారు. ప్రారంభ దశలో చికిత్స ప్రారంభిస్తే పూర్తిస్థాయిలో కోలుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. నివారణలో భాగంగా పొగాకును ఏ రూపంలోనూ వినియోగించకూడదని, మద్యపానాన్ని పూర్తిగా మానేయడం లేదా తగ్గించడం మంచిదన్నారు. రోజుకు రెండుసార్లు పళ్లు శుభ్రం చేసుకోవడం, ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంత పరీక్ష చేయించుకోవడం, తాజా పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవడం అలవాటు చేసుకోవాలని సూచిం చారు. ప్రతి నెలా ఒకసారి అద్దం ముందు నిలబడి నోటిని స్వయంగా పరిశీలించుకోవాలని, ఏవైనా అసాధారణ మార్పులు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని ఆమె కోరారు. సదస్సులో పాల్గొన్న పలువురు అడిగిన ప్రశ్నలకు డాక్టర్ జి. దేవి మానస సమగ్రంగా సమాధానాలు ఇచ్చి సందేహాలను నివృత్తి చేశారు.

## తిరువూరు--మధిర ప్రధాన రహదారి అధ్వాన్నం

### రోలిపడి వద్ద భారీ గోతులు.. వాహనదారులకు నరకయాతన



**తిరువూరు,జూలై 7 (వార్తాప్రభ) :** తిరువూరు నుంచి గంపలగూడెం మీదుగా మధిరకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమై ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ముఖ్యంగా రోలిపడి గ్రామం వద్ద రహదారిపై భారీ గోతులు ఏర్పడి, వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణిం చాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ గ్రామంలో కారు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు గోతుల్లో చిక్కుకుని నెమ్మదిగా ప్రయాణించాల్సి వస్తోం ది. పాదచారులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షం పడినా రహదారిపై నీరు నిలిచి గోతులు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికు లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేవలం రోలిపడి గ్రామం వద్ద మాత్రమే కాకుండా, తిరువూరు సమీపంలోని దేవసముద్రం, పీటీ కొత్తూరు, జగనన్న కాలనీ ఇళ్ల సమీపంలో కూడా మధిర రహదారి అడుగడుగునా దెబ్బతిని ప్రయాణానికి అనుకూలంగా లేకుండా మారింది. రోజూ ఈ మార్గంలో ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దెబ్బతిన్న రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టి, శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

## మూడు దశాబ్దాల సేవలకు ముగింపు.. విద్యుత్ శాఖ ఎల్ఐ ధారవతు బాలాజీ కన్నుమూత

- బోన్ మ్యారో క్యాన్సర్‌తో చికిత్స పొందుతూ మృతి.. బాపులపాడులో అంత్యక్రియలు.. పలువురు నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగుల నివాళి





**హనుమాన్ జంక్షన్,జూలై 7 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి విద్యుత్ శాఖలో లైన్ ఇన్‌స్పెక్టర్ (ఎల్ఐ)గా విధులు నిర్వహిస్తున్న ధారవతు బాలాజీ (55) సోమవారం అనారోగ్యంతో కన్నుమూశారు. గత కొంతకాలంగా బోన్ మ్యారో క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన విజయవాడలోని అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. అనంతరం ఆయన భౌతికకాయాన్ని స్వగ్రామమైన బాపులపాడుకు తరలించగా, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సహోద్యోగులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై తుది వీడ్కోలు పలికారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. ధారవతు బాలాజీకి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. విద్యుత్ శాఖలో మూడు దశాబ్దాలకు పైగా సేవలందించిన ఆయన విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసే ఉద్యోగిగా సహోద్యోగుల అభిమానాన్ని సంపాదించుకున్నారు. ఆయన మృతి విద్యుత్ శాఖలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ సందర్భంగా వీరవల్లి ఏఈ ఉప్పులూరి మురళీకృష్ణ, టీడీపీ టౌన్ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాస్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకుడు తొమ్మోంద్రు మోహనరావు తదితరులు బాలాజీ భౌతికకాయానికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## పాడి రైతుల అభ్యున్నతే లక్ష్యం.. కొమ్మూరు, కిష్టావరం సంఘాల్లో కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ పర్యటన





**హనుమాన్ జంక్షన్,జూలై 7 (వార్తాప్రభ) :** "పాడి రైతు సంక్షేమం మన మతం -- అలుపెరగని సేవ మన అభిమతం" అనే కార్యక్రమంలో భాగంగా, ఈ రోజు, హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని కొమ్మూరు మరియు కిష్టావరం పాల సహకార సంఘాలను కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు సందర్శించారు. ఈ సందర్భంగా పాడి రైతులతో సమావేశమై వారి సమస్యలు, సూచనలు తెలుసుకుని, పాల ఉత్పత్తి అభివృద్ధి, రైతు సంక్షేమం కోసం కృష్ణా మిల్క్ యూనియన్ చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ, వారి అభ్యున్నతికి కృషి చేయడమే యూనియన్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఇన్‌చార్జ్ ప్రసాద్ లింగం, క్లస్టర్ మేనేజర్ హరి, సంఘ అధ్యక్షులు, సంఘ పాలకవర్గ సభ్యులు, సూపర్‌వైజర్‌లు మరియు అధిక సంఖ్యలో పాడి రైతులు పాల్గొన్నారు.

## తిరువూరు మున్సిపాలిటీ పరిధిలో ఎస్ఐఆర్ పురోగతిపై సమీక్ష నిర్వహించిన తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి



**తిరువూరు,జూలై 7 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వారు, తిరువూరు టౌన్‌లో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా, తిరువూరు మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ స్టేషన్లలో ప్రోగ్రెస్ తక్కువగా ఉన్న బీఎల్ఓలను మున్సిపల్ కార్యాలయానికి పిలిపించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేషన్ ఫారమ్‌ల సేకరణ, డిజిటలైజేషన్, మ్యాపింగ్ మరియు అన్‌మ్యాపింగ్ ప్రక్రియలను వేగవంతం చేసి ప్రోగ్రెస్ పెంచేలా బీఎల్ఓలకు తగిన సూచనలు, ఆదేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో తిరువూరు మున్సిపల్ కమిషనర్, సూపర్వైజర్లు మరియు బీఎల్ఓలు పాల్గొన్నారు.

## నూజివీడు డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వరరావు ఆకస్మిక మృతి..



**నూజివీడు,జూలై 7 (వార్తాప్రభ) :** నూజివీడు పి.డి.ఎస్, డిప్యూటీ తహసిల్దార్ గుండుబోయిన వెంకటేశ్వరరావు మృతి చెందారు. ఇటీవలే ని అనారోగ్యంతో ఇబ్బందిపడి, శస్త్ర వైద్య చికిత్స పొంది కోలుకున్నారు. డ్యూటీ లో జాయిన్ అయ్యిన వీరు అనారోగ్య ఇబ్బంది తో మృతి చెందారు. రెవెన్యూ శాఖలో వీరి మృతి తో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృదుస్వభావి, ప్రజలకు అందుబాటులో ఉండే అధికారిగా గుర్తింపు పొందిన వెంకటేశ్వరరావు ఆకస్మిక మరణం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సహోద్యోగులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ మరియు పలువురు నూజివీడు సహోద్యోగులు, మిత్రులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

- శ్రీచైతన్య స్కూల్ లో మొక్కలు నాటిన డాక్టర్ బలరామ కృష్ణ



**హనుమాన్ జంక్షన్,జూలై 7 (వార్తాప్రభ) :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థుల భాగస్వామ్యంతో మొక్కలు నాటడం అనే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పట్ల అవగాహన కల్పించడం అభినందనీయమని ధనలక్ష్మి నర్సింగ్ హోమ్ డాక్టర్ బలరామకృష్ణ ( బాలు ) అన్నారు.. హనుమాన్ జంక్షన్ లోని శ్రీచైతన్య పాఠశాలలో మిషన్ హరితోదయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మొక్కలు పెంచవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి డాక్టర్ బాలు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సయ్యద్ ఐనుల్ , ఇతర సిబ్బంది డాక్టర్ బాలును సన్మానించారు. మాట్లాడుతూ, విద్యార్థులలో సామాజిక స్పృహ పట్ల అవగాహన పెంచేందుకు వారిని భాగస్వామ్యులుగా చేసేందుకు, యాజమాన్యం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని ప్రతినెల నిర్వహిస్తుందన్నారు. దీనిలో భాగంగా ఈనాటి కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణకు,మిషన్ హరితోదయ కార్యక్రమం కింద మొక్కలు నాటమన్నారు. ప్రస్తుతం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం పూర్తయిందని,ఇదే క్రమంలో పాఠశాలకు వచ్చే రహదారికి రెండువైపుల మొక్కల నాటే కార్యక్రమాన్ని చేపడతామన్నారుఈ కార్యక్రమంలో పాఠశాల ఏ.జి.ఎమ్ ఎస్. పార్థసారథి, ఆర్.ఐ సిహెచ్. ఉదయభాస్కర్ , కోఆర్డినేటర్ సిహెచ్. వెంకటేశ్వరరావు , పాఠశాల డీన్ షేక్. మౌలాలి , సి ఇంచార్జ్ టి.మల్లికార్జునరావు,ఏవో రమణ, విద్యార్థులు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మోడల్ మార్కెట్ యార్డ్ గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా.

**- ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని సత్కరించిన బిజెపి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ మరియు వ్యాపారులు**



**శేరిలింగంపల్లి,జూలై 7 (వార్తాప్రభ):**మియాపూర్ న్యూ కాలనీలో మంగళవారం సంత నిర్వహణకు సహకరించిన స్థానిక ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్‌లను కూరగాయల మార్కెట్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో చర్చించి మార్కెట్ నిర్వహణకు అధికారిక అనుమతులు వచ్చేలా చొరవ చూపినందుకు కృతజ్ఞతగా ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, వ్యాపారులు ఎలాంటి భయాందోళనలు లేకుండా నిశ్చింతగా మార్కెట్ నిర్వహించుకోవాలని సూచించారు. దళారులు, కబ్జాదారులకు భయపడాల్సిన అవసరం లేదని,అవసరమైతే ఈ స్థలాన్ని మోడల్ మార్కెట్ యార్డుగా అభివృద్ధి చేసేందుకు పార్లమెంట్‌లో కూడా ప్రస్తావిస్తానని తెలిపారు.అనంతరం రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ, పేద ప్రజలు, చిరు వ్యాపారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అధికారులతో చర్చించి మార్కెట్ నిర్వహణకు అధికారిక అనుమతులు వచ్చేలా సహకరించిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి మార్కెట్ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు ఖాజా బాషా, బీజేపీ సీనియర్ నాయకులు మహేష్ యాదవ్, అడ్వకేట్ కిషోర్ యాదవ్, లక్ష్మణ్ ముదిరాజ్, గణేష్ ముదిరాజ్, పవన్ యాదవ్, నాగులు, పట్టాభిరామ్, శివభాష, రాము తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షులుగా ఎన్నికైన శాంతి కోటేష్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన బీసీ ఐక్యవేదిక.

**బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు మారోజు సోమాచారి.**



**జవహర్ నగర్, జూలై 7:**(వార్తా ప్రభ)కీసర సర్కిల్ పరిధిలోని జవహర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా శాంతి కోటేష్ గౌడ్ ఎన్నికైన సందర్భంగా బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు మారోజు సోమాచారి ఆధ్వర్యంలో ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ శాంతి కోటేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ కు ఆ సంఘం ఘనంగా శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జవహర్ నగర్ లో రెండు డివిజన్లను బీసీలకు కేటాయించినందుకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులకు వజ్రేష్ యాదవ్ కు బీసీ ఐక్యవేదిక తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని రాబోయే డివిజన్ కార్పొరేషన్ ఎలక్షన్లకు కూడా కార్పొరేటర్ అభ్యర్థులను బీసీలకే ఇచ్చి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక కోశాధికారి రేగోటి సురేష్, కార్యదర్శి అశోక్ యాదవ్, పాక దేవేందర్, వల్లెపు మల్లేష్, రామ్ బ్రహ్మాచారి, గాలయ్య చారి, ఉపాధ్యక్షులు సురేందర్, మల్లన్న యాదవ సంఘం,కృష్ణ యాదవ్, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఆకునూరి నగేష్ చారి, విశ్వబ్రాహ్మణ హక్కుల సాధనసమితి గౌరవ అధ్యక్షులు భైరవ చారి, ప్రధాన కార్యదర్శి వడ్ల యాదగిరి సలహాదారులు సదానంద చారి, విశ్వబ్రాహ్మణ హక్కుల సాధన సమితి, ఉపాధ్యక్షులు సత్యం చారి, కోశాధికారి పెద్దజు యాదగిరి చారి, వీరాచారి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ డివిజన్ నూతన అధ్యక్షులు గా కావేటి నాగార్జున

**శుభాకాంక్షలు తెలియజేసిన తెల్ల హరికృష్ణ**



**కూకట్ పల్లిజూలై 8(వార్తాప్రభ):**కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్ష పదవి బాధ్యతలను స్వీకరించినటువంటి కావేటి నాగార్జున తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణను భాగ్యనగర్ కాలనీ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా కావేటి నాగార్జునని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రశాంత్ నగర్ డివిజన్ సీనియర్ నాయకులు యం వెంకటరమణ,రాకేష్,భాను, అవినాష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆత్మకూరులో రూ.85 లక్షల మార్కెట్ యార్డ్ కమిటీ భవనానికి శంకుస్థాపన

**మక్తల్ జులై 7 (వార్తాప్రభ) :** మక్తల్ నియోజకవర్గంలోని ఆత్మకూరు పట్టణంలో రూ.85 లక్షల వ్యయంతో నిర్మించనున్న మార్కెట్ యార్డ్ కమిటీ నూతన భవనానికి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు, వ్యాపారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మార్కెట్ యార్డ్ కమిటీకి ఆధునిక వసతులతో కూడిన భవనం నిర్మాణం పూర్తయితే పరిపాలనా సేవలు మరింత సమర్థవంతంగా అందుబాటులోకి వస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ రహ్మతుల్లా, రాష్ట్ర కల్లు గీత సహకార సంస్థ వైస్ చైర్మన్ నాగరాజు గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ నాగమణి, వైస్ చైర్మన్ శ్రీనివాసులు, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేష్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ జన్మదినోత్సవం

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ





**శేరిలింగంపల్లి,జూలై 7 (వార్తాప్రభ):**గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ ప్రభుత్వ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాలయ్య ట్రస్ట్ ఫౌండేషన్ సౌజన్యంతో, సీనియర్ నాయకుడు సుధాకర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆరవ తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యనే ఆయుధంగా భావించి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. క్రమశిక్షణతో నడుచుకుంటూ చదువుల్లో రాణించి తల్లిదండ్రులు, పాఠశాల, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం,మౌలిక సదుపాయాలు,పరిశుభ్రమైన తరగతి గదులు,తాగునీరు, మరుగుదొడ్లు,డిజిటల్ విద్య వంటి సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా కృషి చేయాలని సూచించారు. విలువలతో కూడిన విద్యను అందించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు.పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి బాలయ్య ట్రస్ట్ ఫౌండేషన్ అందిస్తున్న సహకారం అభినందనీయమని గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎస్. వెంకటయ్య,ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షుడు శివసింగ్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, సుధాకర్, అరుణ్ గౌడ్, రాజేష్, వినయ్, కృష్ణ, సాయి, రాజు, బాలకృష్ణ, దినకర్,భారతమ్మ, నిర్మలమ్మ, సుమన్, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గబ్బిలాలపేటలో ప్రభుత్వ పాఠశాలను నిర్మించాలి...

**జేఏసీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే భవన్లో ప్రజావాణి లో చిన్నారెడ్డి కి వినతి పత్రం అందజేత.**




**జవహర్ నగర్, జూలై 7:**(వార్తా ప్రభ)కీసర సర్కిల్ జవహర్ నగర్ పరిధిలోనిగబ్బిలాలపేటలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటుకై స్థల సేకరణ చేయడంతో పాటు, తక్షణమే స్కూల్ నిర్మాణం చేపట్టి పేద ప్రజల పిల్లలకు ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేస్తూ గబ్బిలాలపేట ప్రభుత్వ పాఠశాల పోరాట కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో సీఎం క్యాంప్ ఆఫీస్ ప్రజావాణిలో చిన్నారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దాదాపు 6,000 మంది స్థానిక ప్రజల నుండి సేకరించిన సంతకాలతో కూడిన పత్రాలను, గతంలో నిర్వహించిన మానవహారం ఫోటోలను చిన్నారెడ్డికి అందజేశారు. సానుకూలంగా స్పందించిన చిన్నారెడ్డిజేఏసీ నాయకులు అందించిన వినతిపత్రంపై వ్రాసి స్థల సేకరణ చేయవలసిందిగా వారు ప్రజావాణిలో చిన్నారెడ్డి కి వినతి పత్రంలో రాసి ఇవ్వడం జరిగింది. గబ్బిలాలపేట పరిసర ప్రాంతాల్లోని కొంతమంది పిల్లలకు ఆధార్ కార్డులు, డేట్ ఆఫ్ బర్త్ (జనన ధృవీకరణ) సర్టిఫికెట్లు లేని విషయాన్ని గుర్తించి, వాటి జారీకి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా, ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు (బుక్స్), యూనిఫారాలు, పౌష్టికాహారం (ఫుడ్) సక్రమంగా అందేలా చూస్తామని, ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి(చీఫ్ సెక్రెటరీ) తీసుకెళ్తామని చిన్నారెడ్డి స్పష్టం చేశారు.

**విద్యాహక్కే పరమావధి, జేఏసీ నాయకులు** అనంతరం మీడియాతో మాట్లాడుతూ... గబ్బిలాలపేటలో ప్రభుత్వ పాఠశాల సాధన కోసం నిరంతరం పోరాడుతున్నామని తెలిపారు. గతంలో కూడా పాఠశాల ఏర్పాటుకై కలెక్టర్‌కు మెమోరాండం ఇచ్చామని గుర్తుచేశారు,"మానవ జీవితంలో విద్య అనేది అత్యంత కీలకమైన అంశం. వ్యక్తిత్వ వికాసానికి, ఆలోచనా విధానంలో మార్పునకు, సమాజానికి ఉపయోగపడే నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి విద్యే ఏకైక మార్గం. సమాజంలో ఉన్న పేదరికం, అనారోగ్యం, అసమానతలు వంటి ఎన్నో సమస్యల పరిష్కారానికి విద్యే బలమైన పునాది. కాబట్టి పేద పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇక్కడ తక్షణమే ప్రభుత్వ పాఠశాలను నిర్మించాలనిజేఏసీ ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ తోటపల్లి శంకర్, కో-కన్వీనర్ ఎ. నరసింహా గౌడ్, షేక్ షావలి (ఐఎఫ్టీయూ), కొండలు ముదిరాజ్ (బీఆర్ఎస్),బిర్రు యాకస్వామి (బీఎస్పీ) శివ బాబు (ఐఎఫ్టియు)సుబ్రహ్మణ్యం (శాంతినగర్)టి.శ్యామ్ (పీడీఎస్‌యూ), జయసుధ (పీఓడబ్ల్యూ), ( మంజుల ,) క్రై సంస్థ ఎం. రాదేశాం (తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), సూర వెంకటయ్య (బిఎన్నార్ కేస్)ఏ దుర్గేష్( టిఆర్ స్) సునీల్ (క్రై సంస్థ),జి సాయిలు బి లక్ష్మీబాయి(పి ఓ డబ్ల్యు)ఆర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్.

- **శైలజా రామయ్యర్ కు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపిన మంత్రి కొండ సురేఖ.**
- **శైలజా రామయ్యర్ పర్యవేక్షణలో అటవీ, పర్యావరణ శాఖలు బాగా రాణించాలని ఆకాంక్షించిన మంత్రి.**



**హైదరాబాద్ జులై 7 :**(వార్తా ప్రభ ప్రతినిధి)ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాల మేరకు పర్యావరణ, అటవీశాఖలు మరింతగా రాణించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ ను కోరారుఅటవీ, పర్యావరణ శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న కార్యక్రమాలపై మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ మధ్య సంక్షిప్తంగా చర్చ జరిగింది. పర్యావరణ, అటవీశాఖల ప్రిన్సిపల్ సెక్రటరీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శైలజా రామయ్యర్ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ని జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ శైలజా రామయ్యర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. శైలజా రామయ్యర్ నేతృత్వంలో అటవీ,పర్యావరణ శాఖలు మరింత ప్రభావవంతంగా పనిచేసి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆశయాలమేరకు రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ, వన మహోత్సవం, వన్యప్రాణులు, జీవవైవిధ్య పరిరక్షణ, అడవుల్లో అగ్నిప్రమాదాల నివారణ, అడవుల సంరక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం తదితర కార్యక్రమాలను సమర్థవంతంగా చేపట్టేలా కార్యాచరణను అమలు చేయాలని మంత్రి సురేఖ శైలజా రామయ్యర్ కు దిశానిర్దేశం చేశారు. అటవీ, పర్యావరణ శాఖల బలోపేతం దిశగా ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా అటవీ, పర్యావరణ శాఖలకు సంబంధించిన పలు అంశాల పై మంత్రి కొండా సురేఖ, ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ ల మధ్య సంక్షిప్తంగా చర్చ జరిగింది.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను (సర్ )నిర్ణీత గడువులో పూర్తి చేయాలి....

**- జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**



**పెనమలూరు జులై 7 (వార్తా ప్రభ,ప్రతినిధి)**భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి సంబంధిత అధికారులకు, అన్ని పార్టీలకు సూచించారు.పెనమలూరు నియోజకవర్గం, పెనమలూరులోని మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి వివిధ పార్టీలకు సంబంధించిన బిఎల్ఏలు, అధికారులతో జిల్లా కలెక్టర్ డిపి బాలాజీ, ఆర్డిఓ ఎం కరుణకుమారి ఫారాల పంపిణీ, సేకరణ, వాటి డిజిటైజేషన్ తదితర కార్యక్రమాలను ఎలా నిర్వహిస్తున్నారో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా కలెక్టర్, ఇంటింటి సర్వే పురోగతి, నమోదు ప్రక్రియ, ఫారాల పంపిణీ, ఓటర్ల వివరాల ధృవీకరణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి, అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేయడంతో పాటు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సర్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం వేగవంతం కావడానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేస్తూ పలు సూచనలు చేశారు. ప్రతి బీఎల్వో తన పరిధిలోని ఇంటింటి సర్వేను నాణ్యతతో, నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేసేలా పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు.భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు.సమావేశంలో తాడిగడప మున్సిపల్ కమిషన షేక్ నజీర్, ఉయ్యూరు,కంకిపాడు, పెనమలూరు మండలాల ఎమ్మార్వోలు, వీధి పార్టీల బిఎల్ఏలు, అధికారులు, బిఎల్ఓ లు పాల్గొన్నారు.

## రిమ్స్ డి-అడిక్షన్ సెంటర్‌ను పరిశీలించిన.ఎస్పీ అఖిల్ మహాజన్

**అదిలాబాద్ జులై 07 (వార్తా ప్రభ,ప్రతినిధి)**గంజాయి,ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ చట్టపరమైన చర్యలతో పాటు వ్యసనగ్రస్తులకు వైద్య చికిత్స అందించి వారిని సాధారణ జీవితంలోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.మంగళవారం స్థానిక రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రిమ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న డి-అడిక్షన్ సెంటర్ను జిల్లా ఎస్పీ పరిశీలించారు

**వార్తా ప్రభ**

# హైదరాబాద్

## శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయం

**-శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,జూలై 7 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో రూ.82 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో,మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు,నాణ్యమైన రహదారులు,ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ,మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి కొనసాగిస్తానని ఆరెకపూడి గాంధీ పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ... అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుదాం.

**చంద్రపురి కాలనీ డివిజన్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్.**



**జవహర్ నగర్, జులై 7: (వార్తా ప్రభ)** కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుదామని చంద్రపురి కాలనీ డివిజన్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రజలకు సత్వరం అందించేలా కృషి చేస్తామని అన్నారు. వజ్రేష్ యాదవ్ సహకారంతో జవహర్ నగర్ లో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అధికంగా మంజూరయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉండాలనేదే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి పదవి బాధ్యతలు అప్పగించినందుకు సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, వజ్రేష్ యాదవ్, సుధీర్ రెడ్డి, హరివర్ధన్ రెడ్డి ప్రభాకర్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సర్ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కార్యక్రమం.

**మాజీ కార్పొరేటర్ జిట్టా శ్రీవాణి.**



**జవహర్ నగర్, జులై 7: (వార్తా ప్రభ)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ సర్ కార్యక్రమంపై మాజీ కార్పొరేటర్ జిట్టా శ్రీవాణి శ్రీనివాసరెడ్డి మంగళవారం విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవాణి మాట్లాడుతూ స్థానిక ప్రజలు ఓటర్ జాబితాలో తమ పేరు చిరునామా ఇతర వ్యక్తిగత వివరాలను పరిశీలించుకొని అవసరమైతే మార్పులు చేర్పులు తొలగింపుల కోసం సర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటు అమూల్యమైనదని స్వచ్ఛమైన పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పన లో సర్ కార్యక్రమం కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి కుటుంబం సర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటర్ వివరాలను ధ్రువీకరించుకోవాలని ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటరు తన బాధ్యతను నిర్వర్తించాలని తెలిపారు.

# రికార్డుల నిర్వహణలో పారదర్శకత, నిబంధనల అమలే అధికారులకు రక్షణ కవచం

**ఆర్థిక క్రమశిక్షణ, పకడ్బందీ డాక్యుమెంటేషన్, ఆదాయ వనరుల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**
**గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**



**మచిలీపట్నం జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గ్రామపంచాయతీ పరిపాలనలో నిబంధనలను కచ్చితంగా పాటించడం, ప్రతి పనికి సంబంధించిన రికార్డులను పకడ్బందీగా నిర్వహించడం, ఆర్థిక క్రమశిక్షణతో వ్యవహరించడం ద్వారా మాత్రమే అధికారులు భవిష్యత్తులో ఎదురయ్యే క్రమశిక్షణాపరమైన ఇబ్బందులను నివారించగలరని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అన్నారు. జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో గ్రామపంచాయతీ పరిపాలనపై గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీల్లో నమోదవుతున్న అనేక క్రమశిక్షణా చర్యలకు ఉద్దేశపూర్వక తప్పిదాల కంటే అవగాహన లోపం, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం, నిబంధనల అమలులో లోపాలే ప్రధాన కారణాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి నిర్ణయానికి సంబంధించిన ఆధారాలు, రికార్డులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని సూచించారు. టెండర్ ద్వారా చేపట్టాల్సిన పనులను నామినేషన్ పద్ధతిలో అమలు చేసే ప్రయత్నాలు చేయరాదని, ప్రభుత్వం నిర్దేశించిన ఆర్థిక పరిమితులు, టెండర్ విధానాలు, పరిపాలనా, సాంకేతిక అనుమతులను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. టెండర్ నోటీసుల ప్రచురణ, ప్రచారం, బిడ్డర్ల ఎంపిక, మూల్యాంకనం వంటి ప్రతి దశకు సంబంధించిన పూర్తి రికార్డులను భద్రపరచాలని చెప్పారు. పరిపాలనా అనుమతులు లేకుండా పనులు చేపట్టడం, నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేయడం వల్ల అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించారు. ఇంజినీరింగ్ శాఖ కొలతల పుస్తకం (ఎం-బుక్), చెక్ మెజర్‌మెంట్, పాస్ ఆర్డర్ తదితర పత్రాలను పరిశీలించిన తర్వాతే చెల్లింపులు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన వస్తువులకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్, ఫోటోలు, వినియోగ వివరాలు వంటి రికార్డులను కూడా తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. అందుబాటులో ఉన్న నిధులు, తప్పనిసరి వ్యయాలు, మిగిలే వినియోగ నిధులపై స్పష్టమైన అవగాహనతో గ్రామపంచాయతీలు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. నిధుల కొరతతో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఒక రూపాయి ఖర్చు చేస్తే ప్రజలకు ఎక్కువ ప్రయోజనం చేకూరే పనులను ఎంపిక చేసుకోవాలని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో స్మశానవాటికల అభివృద్ధి వంటి కార్యక్రమాలను చేపట్టాలని, ప్రభుత్వ నిధులతో పాటు దాతల సహకారాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అలాగే గ్రామపంచాయతీలు ప్రభుత్వ నిధులపైనే ఆధారపడకుండా షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఇతర ఆదాయ వనరులు కలిగిన ఆస్తులను అభివృద్ధి చేసి స్వంత ఆదాయాన్ని పెంచుకునే దిశగా ఆలోచించాలని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు కేవలం ప్రభుత్వ ఉద్యోగులుగా కాకుండా గ్రామాభివృద్ధికి బాధ్యత వహించే నిర్వాహకులుగా వ్యవహరించాలని, వివిధ శాఖల పథకాలను సమన్వయం చేసి గ్రామాలకు శాశ్వత ప్రయోజనం చేకూరే ఆస్తుల సృష్టిపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఎం ధనలక్ష్మి, డి ఎల్ పి ఓ రజావుల్లా, మచిలీపట్నం డి ఎల్ డి ఓ రామానందం, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మహోత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఉడత హజరత్తయ్య

**గొల్లపల్లి తూర్పు ఎస్సీ కాలనీలో శ్రీ కోదండ రామాలయం నిర్మాణానికి ఏర్పాట్లు**



**చేజర్ల జూలై 07 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని గొల్లపల్లి గ్రామం తూర్పు ఎస్సీ కాలనీలో శ్రీ కోదండ రాముని ఆలయ నిర్మాణానికి హద్దులు ఏర్పాటు చేయడం జరిగినది.రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చేపట్టిన నూతన దేవాలయాల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా తాళ్లూరి గిరినాయుడు అండదండలతో గొల్లపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు 24 ఎల్ సోమశిల కాలువ అధ్యక్షులు ఉడత హాజరత్తయ్య పట్టు వదలని విక్రమార్కుడిలా గ్రామస్తులకు ఏం కావాలో ముందుగానే గ్రహించి పనిచేయడంలో మంచి ఆలోచన శక్తి కలిగి ఈ మహోత్తర కార్యక్రమానికి మంగళవారం శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా కాలనీవాసులు ఎన్నో సంవత్సరాలు నుండి ఆలయ నిర్మాణానికి ఆశలు పెట్టుకున్న నేపథ్యంలో ఆయన గట్టి ప్రయత్నం చేసి గ్రామానికి పలు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులను చేస్తూ కాలనీవాసుల కోరికలు తీర్చే ప్రయత్నం చేస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధిలో ముందడుగు ఆపదలో వెనుకాడని ధైర్యశాలిగా పట్టు వదలని విక్రమార్కుడిలా కాలనీవాసుల గుండెచప్పుడుగా చిరస్థాయిగా నిలిచిపోతారని కాలనీవాసులు అభివర్ణిస్తున్నారు.

## షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు..





**విజయవాడ పశ్చిమ జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తపేటలోని షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రి అభివృద్ధికి మరియు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఎం ఎల్ ఏ సుజన చౌదరి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా దీన్ని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు చేపట్టారు.. ఎంఎల్ఏ సుజన చౌదరి ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ మంగళవారం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఆసుపత్రి సూపరిండెండెంట్ డాక్టర్ పీ సారమ్మ మరియు వైద్యులతో మాట్లాడి ఆస్పత్రి అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు..ఈ సందర్భంగా ప్రత్తిపాటి శ్రీధర్ మాట్లాడుతూ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గా ఉన్న ఎంఎల్ఏ సుజన చౌదరి కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా షేక్ రాజా సాహెబ్ ఆస్పత్రిని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు చేపట్టారన్నారు.. పశ్చిమ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా, మౌలిక వసతులను బలోపేతం చేయడానికి ఎం ఎల్ ఏ సుజన చౌదరి కృషి చేస్తున్నారని తెలిపారు.. ఆసుపత్రి నందు అవుట్ పేషెంట్స్ కొరకు బాత్రూంల నిర్మాణం, బయో మెడికల్ వ్యర్థాలను నిల్వ ఉంచుటకు స్టోర్ రూమ్, రోగుల దాహార్తిని తీర్చడానికి ఆర్వో ప్లాంట్ నిర్మాణం, ఆస్పత్రికి కావాల్సిన ఫర్నిచర్ తదితర అంశాలపై చర్చించారు.డాక్టర్ స్రవంతి, డాక్టర్ సాయిరాం,, డాక్టర్ మోహన్ శివ కుమార్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు...

# ఎస్వీ వైద్య కళాశాలలో రాష్ట్రస్థాయి వైద్య విద్యార్థుల క్రికెట్ పోటీలు ప్రారంభం





**తిరుపతి, జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎస్వీ వైద్య కళాశాల మైదానంలో డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి యూజీ వైద్య, దంత వైద్య విద్యార్థుల క్రికెట్ పోటీలను విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ మంగళవారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్యార్థులు చదువులో ఎదుర్కొనే ఒత్తిడి, మానసిక ఆందోళనను తగ్గించడంతో పాటు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం రాష్ట్రంలోని వైద్య, దంత వైద్య కళాశాలల మధ్య క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది ఒక వైద్య కళాశాలను ఆతిథ్య సంస్థగా ఎంపిక చేసి సుమారు 50 జట్లతో ఈ క్రికెట్ పోటీలను నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు.వైద్యులు కేవలం వైద్య విద్యలోనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ ప్రతిభ కనబరిస్తే సమాజానికి మరింత సమర్థవంతమైన సేవలు అందించగలరని ఆయన పేర్కొన్నారు. నైపుణ్యంతో కూడిన వైద్య సేవలను అందించాలంటే మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కూడా ఎంతో అవసరమని అన్నారు. భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తున్నాయని తెలిపారు.అనంతరం ఎస్వీ వైద్య కళాశాల అధ్యాపకులు, వివిధ విభాగాల అధిపతులు, పీజీ, యూజీ వైద్య విద్యార్థులతో డాక్టర్ పి. చంద్రశేఖర్ సమావేశమై వైద్య విద్యలో పరిశోధన, ఆధునిక వైద్య విధానాలు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధిపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవి ప్రభు, రుయా ఆస్పత్రి అదనపు వైద్య విద్య సంచాలకులు, సూపరింటెండెంట్ డాక్టర్ బి. మనోహర్, ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ప్రమీల దేవి, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం క్రీడల విభాగాధిపతి డాక్టర్ త్రిమూర్తులు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ బి.ఎస్.ఎన్. మూర్తి, డాక్టర్ సిరిగిరి సునీత, క్రీడల కమిటీ సభ్యులు డాక్టర్ తులసిరామ్, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ సురేష్ బాబు, వివిధ విభాగాధిపతులు, రాష్ట్రంలోని పలు వైద్య, దంత వైద్య కళాశాలల విద్యార్థులు, ఎస్వీ వైద్య కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శరవణ, పీఆర్వో వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ భవన నిర్మాణానికి నిధులు విడుదల



**గిద్దలూరు, జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గిద్దలూరు నియోజకవర్గం గుండం చర్ల గ్రామానికి సమీపంలో ఉన్న శ్రీ వేణుతల కాటమరాజు దేవస్థానం పరిధిలో బీసీ భవన నిర్మాణానికి ప్రభుత్వం తరఫున తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ బాబు రాష్ట్ర ప్రభుత్వం నుండి 32 లక్షల నిధులు మంజూరు చేయించడంలో ప్రముఖ పాత్ర పోషించారని గిద్దలూరులో జరిగిన యాదవ సంఘం మీటింగ్ లో ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓ వెంకటయ్య యాదవ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ బాబుకు ధన్యవాదాలు తెలియజేస్తూ నిధులు మంజూరు అయినందుకు యాదవ్ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## "చిన్న ఆవుటపల్లెలో తప్పిన ప్రమాదం"



**గన్నవరం, జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణాజిల్లా,గన్నవరం మండలం,చిన్న ఆవుటపల్లి వెస్ట్ బైపాస్ అండర్ పాస్ రోడ్ దగ్గర చిన్న ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో ట్యాంకర్ లారీ అదుపుతప్పి రోడ్డు మధ్యలో డివైడర్ మీదికి వచ్చింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఇటువంటి హాని జరగలేదు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చిన్నారులకు దీవించిన ఎమ్మెల్యే





**పెనుగంచిప్రోలు, జులై 7( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మున్నేరు ఒడ్డున వున్న జి.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ నందు పెనుగంచిప్రోలు గ్రామం డౌన్ సెంటర్ నకు చెందిన ముక్కు రాంబాబు – రజనీ దంపతుల కుమార్తెలు సంజన, గీతా మాధురి ల ఓణీలు వేడుక మహోత్సవంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారులకు అక్షింతలు వేసి దీవించిన శాసనసభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.వారితో పాటు పెనుగంచిప్రోలు సొసైటీ అధ్యక్షులు కర్ల వెంకటనారాయణ, పెనుగంచిప్రోలు మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, వేమవరం మాజీ సర్పంచ్ దామాల పెద్దబాబు,పీ ఏ సి ఎస్ డైరెక్టర్ కనపర్తి శ్రీనివాసరావు తదితరులు ఆశీర్వదించారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**- ఉద్యోగుల వినతులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం - ఏపీ ఎన్‌జీజీవో నాయకులతో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**విజయవాడ పశ్చిమ జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని.. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ప్రస్తావించిన అంశాలను సానుకూల దృక్పథంతో పరిశీలించి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లకు సంబంధించిన పలు సమస్యలు, డిమాండ్లపై ఏపీ జే ఏ సి జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు జే ఏ సి నాయకులు మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశను కలెక్టరేట్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జే ఏ సి జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వేతన సవరణ కమిషన్ (పీఆర్సీ) నియామకం, మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించడం, హెల్త్ కార్డుల అమలు, సరెండర్ లీవ్, డీఏ, పీఆర్సీ బకాయిల విడుదల, సీపీఎస్‌కు బదులుగా ఓపీఎస్ అమలు, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, పెన్షనర్ల బకాయిల చెల్లింపు, అదనపు క్వాంటం పెన్షన్ పునరుద్ధరణ తదితర అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై కొంత మేరకు సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని ఉద్యోగులకు సంబంధించి 27 వేల కోట్ల బకాయిలు చెల్లించడం జరిగిందని మెమో-57 ప్రకారం 2004కు ముందు నోటిఫికేషన్ పొందిన పోస్టులపై నియమితులైన సుమారు 11 వేల మంది ఉద్యోగులకు సీపీఎస్ స్థానంలో ఓపీఎస్ అమలు , ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల విద్యాసంస్థలు, సొసైటీలలో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచడం ఉద్యోగులకు ఎంతో మేలు చేసిన నిర్ణయమని పేర్కొన్నారు.ఉద్యోగుల ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరుతూ తమ వినతులను వివరించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించి తన పరిధి లో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ప్రస్తావించిన అంశాలను పరిశీలించి సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు, విధానాలకు అనుగుణంగా వినతులను పరిశీలనకు పంపిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల అమలు ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు కలసి కృషి చేద్దామని అన్నారు కలెక్టర్ లక్ష్మీశను కలిసిన వారిలో జిల్లా జేఏసీ ఛైర్మన్ డి.సత్యనారాయణరెడ్డి, సెక్రటరీ సయ్యద్ ఖాసిం, కో చైర్మన్ పి.రమేష్, వైస్ చైర్మన్ జి.నారాయణరావు,స్టేట్ సెక్రటరీ ఎం.డి.జానీపాషా, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జి.రామకృష్ణ, కోశాధికారి బి.సతీష్ కుమార్, జాయింట్ సెక్రెటరీ సుందరయ్య, విష్ణువర్ధన్ రావు, క్షమా బేగం, ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు వీవీ ప్రసాద్, నగర శాఖ కో-చైర్మన్ ఎస్‌కే నజురుద్దీన్, డిఎస్ఎన్ శ్రీనివాస్, కాశీం సాహెబ్, కె.శివ శంకర్, సిహెచ్ శ్రీదేవి, బీవీ.రమణ, వి.సాయిరాం, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## మైలవరం అభివృద్ధికి చనుమోలు విశిష్ట కృషి

**చనుమోలు వర్ధంతి కాంగ్రెస్ నేతల సందర్భంగా నివాళులు**



**ఇబ్రహీంపట్నం, జులై 07 (వార్తా ప్రభ ప్రతినిధి):** మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు చనమోలు వెంకట్రావు 18వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు కాంగ్రెస్ నాయకులు. ఇబ్రహీంపట్నంలోనిఫెర్రీ రోడ్డు లో గల చనుమోలు వెంకట్రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంతో పాటు రాష్ట్రాభివృద్ధికి చనుమోలు వెంకట్రావు తనదైన ముద్ర వేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొంది సురేష్, సీనియర్ నాయకులు జువ్వా వాసు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్



**విజయవాడ పశ్చిమ జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజా సమస్యలను నేరుగా పరిష్కరించేందుకు ప్రజలకు పాలనను చేరువ చేసేందుకు ఎంఎల్ఏ సుజన చౌదరి ఎన్డీయే కార్యాలయంలో నిర్వహిస్తున్న 'ప్రజా దర్బార్' కు విశేష స్పందన లభిస్తోంది. ఎం ఎల్ ఏ ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఆషా, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు సోలంకి రాజు, కూటమి నేతలతో కలిసి వినతులు స్వీకరించి వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. ఇళ్ల స్థలాలు, పింఛన్లు, వైద్య సహాయం, రేషన్ కార్డులు, గురించి ప్రజలు భారీగా వినతులు అందజేశారు..చాలా వరకు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడంతో పాటు, మిగిలిన వాటిని సంబంధిత శాఖల ద్వారా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రజా దర్బార్ ద్వారా నేరుగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఆషా అన్నారు .కూటమి నేతలు మహ్మద్ జాహిద్ ,పల్లంటి ఆది, బొల్లేపల్లి కోటేశ్వరరావు.. తదితరులు పాల్గొన్నారు...

# అమెరికాలో మృతి చెందిన మూలపాడు గ్రామ వాసి

**గ్రామంలో విషాదఛాయలు**



**ఇబ్రహీంపట్నం, జులై 07(వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని మూలపాడు గ్రామానికి చెందిన అట్లూరి ప్రసన్న అమెరికాలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. లభించిన సమాచారం మేరకు మూలపాడు గ్రామానికి చెందిన అట్లూరి ప్రసన్న ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్ళింది. సోమవారం నాడు ఆమె తన స్నేహితులతో కలిసి కారులో సమీపంలోని గుడికి వెళుతుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. సిగ్నల్ వద్ద ఆగి ఉన్న వీరి కారును మరో వాహనం బలంగా ఢీకొట్టింది.ఈ ఘటనలో ప్రసన్నతో పాటు మరో అమ్మాయి ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయారని తెలుస్తుంది.మరో వ్యక్తికి తీవ్ర గాయాలవ్వగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో ప్రసన్న స్వగ్రామమైన మూలపాడులో తీవ్ర విషాదం నెలకొంది. ప్రసన్నకు ఇంకా వివాహం కాలేదు. చదువులు పూర్తి చేసుకొని వివాహం జరగాల్సిన సమయంలో ఆకస్మిక మృతి చెందడంతో తల్లిదండ్రులు సుఖ సముద్రంలో మునిగిపోయారు.





గన్నవరం నియోజకవర్గం, విజయవాడ రూరల్ మండలం, రామవ రప్పాడు జనసేన నాయ కులు నీలం సాయి రంగారావు కుమారుడు నీలం త్రినాథ్ అకాల మరణం చెందారు.ఈ సందర్భంగా వారి మరణాన్ని చింతిస్తూ వారి పార్థివ దేహానికి నివాళ్లు అర్పించిన గన్నవరం నియోజకవర్గ జనసేన నాయకులు ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గరికిపాటి శివ శంకర్ -- **వార్తా ప్రభ , గన్నవరం**

# మైనార్టీ ఆస్తులపై అధికారుల కుట్ర - అల్తాఫ్ రజా



ఇబ్రహీంపట్నం, జులై 07(వార్తా ప్రభ ప్రతినిధి): కొండపల్లి మున్సిపాలిటీలో వక్ఫ్ బోర్డు భూములలో మున్సిపాలిటీ నిధులతో ఆక్రమణదారులకు సహకరించే విధంగా రోడ్లు, డ్రైనేజీలు,అభివృద్ధి కార్యక్రమాలు వక్ఫ్ బోర్డు అనుమతి లేకుండా అధికారులు ఎలా చేస్తారని ప్రశ్నించారు ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు అల్తాఫ్ రజా.మైనార్టీ ఆస్తులపై అధికారుల కుట్ర కాదా అన్నారు. వక్ఫ్ బోర్డు భూములలో పెద్ద పెద్ద బిల్డింగులు నిర్మాణం జరుగుతుంటే,ఆయా భవనాలకు ప్లాన్ అప్రూవల్ లు నిబంధనలకు విరుద్ధంగా వక్ఫ్ ఆస్తుల లో ఎలా చేస్తున్నారో చెప్పాలన్నారు.వక్ఫ్ బోర్డ్ భూములలో ఆక్రమణదారుల పేర్లతో పన్నులు ఎలా వేస్తారని, కనీస అవగాహన లేకుండా ఉద్యోగాలు చేస్తున్నారా అని మండిపడ్డారు.కొండపల్లి శాంతినగర్ 212 ఏ, 212 బి,18 ఎకరాల 30 సెంట్లలో ఆక్రమణదారులకు మున్సిపాలిటీ పూర్తిస్థాయిలో అండదండలు,ఇబ్రహీంపట్నం ఖాజీ మాన్యం 244 సర్వే నంబర్, కొండపల్లి లో 438/1, 289/3 293/1,401 సర్వేనెంబర్ లలో అధికారులు ఇష్టానుసారంగా వ్యవరించడం అత్యంత దుర్మార్గమైనటువంటి చర్య అన్నారు.వక్ఫ్ బోర్డ్ సంస్థ కు సంబంధించిన భూములలో భారీ స్థాయిలో వందల భవనాలు నిర్మాణం జరుగుతుంది అధికారులు ఎందుకు చూస్తున్నారు అన్నారు.మున్సిపాలిటీ నిధులతో తో మౌలిక సదుపాయాలు దుర్మార్గమన్నారు. చిత్తశుద్ధి ఎవరికైనా ఉంటే రాష్ట్ర వక్ఫ్ బోర్డు దృష్టికి తీసుకెళ్లి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దగ్గర సమస్యను తీసుకెళ్లి మైనార్టీ మంత్రి తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని అల్తాఫ్ బాబా తెలిపారు.

# ఎట్టి పరిస్థితుల్లో ఓటు కోల్పోవద్దు

### ఎపిక్ పత్రాలు పూర్తి చేసి బీఎల్వోలకు అందించండి
### కొండపల్లి మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసులు



కొండపల్లి, జులై 07 (వార్తా ప్రభ ప్రతినిధి): కొండపల్లి పట్టణ ఓటర్లు ఈ నెల 14వ తేదీ కల్లా విధిగా ఎపిక్ పత్రాలు పూర్తి చేసి బీఎల్వోలకు అందజేయాలని కొండపల్లి మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసులు తెలిపారు. కొండపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో ఎపిక్ పత్రాల డిజిటలైజేషన్ ముమ్మరంగా సాగుతోంది. ఈ ప్రక్రియను మంగళవారం పరిశీలించిన కమిషనర్ మాట్లాడుతూ కొండపల్లి పట్టణ పరిధిలో సుమారు 51,911 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారని చెప్పారు. వీరందరికీ ఎస్ఐఆర్ సర్వేలో భాగంగా పోలింగ్ బూత్ ల వారీగా ఎపిక్ పత్రాలు అందించినట్లు తెలిపారు. ప్రతిఒక్క ఓటరు ఎపిక్ పత్రంలో సంబంధిత వివరాలు పూర్తిచేసి ఈ నెల 14లోగా పోలింగ్ బీఎల్వోల కు అందజేయాలని సూచించారు. తప్పనిసరిగా పత్రం అందించి మీ ఓటు హక్కుకు భద్రత కల్పించుకోవాలని కోరారు. డిజిటలైజేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశాల మేరకు రెడ్డిగూడెం మండల సచివాలయ సిబ్బంది, స్థానిక బీఎల్వోలు, పురపాలక, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని నైపుణ్యాలను పెంపొందించుకోవాలి- ఎమ్మెల్యే

జగ్గయ్యపేట జులై 7 (వార్తప్రభ) నియోజకవర్గంలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయాన్ని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తో కలిసి సందర్శించిన ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎం.ఎస్. బేగ్



. గ్రంథాలయంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించి, విద్యార్థులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే అంశాలపై అధికారులతో చర్చించారు .అనంతరం గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, వారి అభిప్రాయాలు, సూచనలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో సంప్రదాయ విద్యతో పాటు కృత్రిమ మేధస్సు (ఏ ఐ ) ఆధారిత సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవడం అత్యంత అవసరమన్నారు.చాట్ జీపీటి, జెమినీ వంటి ఏ ఐ ఆధారిత సాంకేతిక వేదికలను విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, పోటీ పరీక్షల తయారీ, కమ్యూనికేషన్ నైపుణ్యాల అభివృద్ధికి బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటే ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో దేశీయ, అంతర్జాతీయ పరిశ్రమలు, ప్రముఖ సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసి, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయాలు కేవలం పుస్తక పఠన కేంద్రాలుగానే కాకుండా, డిజిటల్ నాలెడ్జ్, ఏ ఐ మరియు సాంకేతిక విజ్ఞానానికి కేంద్రాలుగా రూపుదిద్దుకోవాల్సిన అవసరం ఉందని ఎం.ఎస్. బేగ్ అన్నారు. విద్యార్థులకు అవసరమైన ఆధునిక వనరులు అందుబాటులోకి తీసుకురావడానికి గ్రంథాలయ పరిషత్ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి దేవస్థానం చైర్మన్ గుమ్మా వెంకటేష్,సయ్యద్ అన్వర్, అస్లామ్,జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వి. రవికుమార్, గ్రంథాలయ అధికారి మస్తాన్ వలీ మరియు గ్రంథాలయ సిబ్బంది శ్యామల పాల్గొన్నారు.

### జననేత రాజన్న జయంతి ఉత్సవాలు



విస్సన్నపేట జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి) స్థానిక మండలంలో గ్రామ గ్రామాన ఆరోగ్యశ్రీ ప్రధాత జననేత దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి ఉత్సవ కార్యక్రమాలను గ్రామ గ్రామాన నిర్వహిస్తున్నట్లు మండల వైసీపీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు తెలియజేశారు. మండల కేంద్రంలో ఏ కొండూరు రోడ్డులో ఉదయం 9 గంటలకు వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఆయన జయంతి సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం జయంతి కార్యక్రమాలకు వైసీపీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు తరలి రావలసిందిగా పట్టణ వైసిపి అధ్యక్షులు ఎన్వి కుటుంబరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని అందరూ ఉపయోగించుకోవాలి

జగ్గయ్యపేట జులై 7 (వార్తప్రభ) జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో చిల్లకల్లు గ్రామంలో విజయ పాల కేంద్రం ఫంక్షన్ హాల్ నందు ఈ నెల 9వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరం లో నిర్వహించు క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం ఫౌండేషన్ మెంటార్ చెరుకూరి చాముండేశ్వరి ఆధ్వర్యంలో మండల పరిధిలోగల ఏఎన్ఎంలకు, ఆశ వర్కర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం అయినది.అను ఒమేగా హాస్పిటల్ డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రాణాంతకమైన క్యాన్సర్ను ముందస్తు గా గుర్తించుటలో అవగాహన లేకపోవటం వలన మహిళలు పరిశుభ్రత పాటించకపోవడం వలన తీవ్రంగా అనారోగ్య పాలై నష్టపోవుచున్న విధానాన్ని వివరిస్తూ! ఈరోజులలో మహిళకు వచ్చు గర్భాశయ,రొమ్ము క్యాన్సర్ లపై అవగాహన కలిగి ఉండాలని బూచవరం హాస్పటల్ పరిధిలో ఏఎన్ఎంలకు, ఆశా వర్కర్లకు అవగాహన కల్పించడం అయినది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మెంటార్ చెరుకూరి చాముండేశ్వరి మాట్లాడుతూ క్యాన్సర్ పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని క్యాన్సర్ ను తొలిదశలో గుర్తించి వ్యాధి నివారణకు తగు మందులు తీసుకున్నట్లయితే క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చని అందుకు తగిన పరీక్షలు జరిపించుకోవాలని, ప్రతి ఒక్కరూ జయప్రద ఫౌండేషన్ నిర్వహించే శిబిరంలో పాల్గొని ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని మహిళల్లో బ్రెస్ట్, గర్భాశయ క్యాన్సర్లు బారిన



పడుతున్న మహిళలు ఆర్థికంగా సరైన స్తోమత లేక జబ్బును గుర్తించలేక మహిళలు తీవ్రంగా నష్టపోతున్నారని, కుటుంబ భారం వల్ల సొంత పనుల ఒత్తిడిలో మహిళలు ప్రాణాంతకమైన క్యాన్సర్ ను నిర్లక్ష్యం చేస్తున్నారని అలాగే ఇతర వ్యాధులను కూడా గుర్తించలేక చివరికి వైద్యానికి కూడా అందనంతగా వ్యాధి ముదిరి పోవుట వలన మహిళలు అనేక విధాలుగా నష్టపోతున్నారని తెలియజేస్తూ ఈనెల 9న చిల్లకల్లు లో నిర్వహించు వైద్య శిబిరాన్ని మీ అందరూ ఉపయోగించుకోవాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఇతర వైద్య నిపుణులు మరియు ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు ఫౌండేషన్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రకాశం బ్యారేజీలో చేపల వేట నిషేధం -సి.ఎస్.చక్రాణి

### జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు వేట నిషేధం
### మత్స్యకారులు సహకరించాలి



విజయవాడ: జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చేపల సంతానోత్పత్తి పరిరక్షణ, జల జీవవైవిధ్య సంరక్షణ మరియు చేపల నిల్వల పెంపు కోసం ప్రకాశం బ్యారేజీ పరిధిలో జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు చేపల వేటను పూర్తిగా నిషేధించినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి సి.సౌభాగ్య చక్రాణి మంగళవారం తెలిపారు.నిషేధ కాలంలో చేపల వేట, చేపల రవాణా లేదా వేటకు సంబంధించిన ఎలాంటి కార్యకలాపాలు చేపట్టరాదని ఆమె సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఆంధ్రప్రదేశ్ ఇన్‌ల్యాండ్ ఫిషరీస్ చట్టం మరియు ఇతర సంబంధిత నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మత్స్యశాఖ సిబ్బంది ప్రకాశం బ్యారేజీ పరిధిలో నిరంతర తనిఖీలు నిర్వహిస్తా రని తెలిపారు.మత్స్యకారులు నిషేధాన్ని స్వచ్ఛందంగా పాటించి చేపల సంపద పరిరక్షణ కు సహకరించాలని, దీనివల్ల భవిష్యత్తులో చేపల ఉత్పత్తి పెరిగి వారి జీవనోపాధి మరింత మెరుగుపడుతుందని ఆమె పేర్కొన్నారు.

# సహకార బ్యాంకింగ్ లో ఉత్తమ విధానాల అధ్యయనం

### అమృత సర్ పర్యటనలో పాల్గొన్న మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం

మచిలీపట్నం, జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)సహకార బ్యాంకింగ్‌లో ఉత్తమ విధానాల అధ్యయనానికి అమృత్‌సర్ పర్యటనలో మాజీ మంత్రి, కృష్ణా డీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్.సహకార బ్యాంకింగ్ రంగంలో ఆధునిక విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న బ్యాంకింగ్ సేవలు సంస్థాగత సామర్థ్యాన్ని అధ్యయనం చేసే లక్ష్యంతో మాజీ మంత్రి, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (కేడీసీసీ బ్యాంక్) చైర్మన్ నెట్టెం రఘురామ్ ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ డీసీసీ బ్యాంకుల చైర్మన్ల ప్రతినిధి బృందంతో కలిసి పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్ సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌ను మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా అమృత్‌సర్ డీసీసీ బ్యాంకు యాజమాన్యంతో వ్యాపారాభివృద్ధి, డిపాజిట్ల పెంపు, రుణాల నిర్వహణ, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, వినియోగదారుల-కేంద్రీకృత సేవలు, పాలనా విధానాలు, సాంకేతికత ఆధారిత బ్యాంకింగ్, ఆర్థిక సమ్మిళితం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.అలాగే అమృత్‌సర్ డీసీసీ బ్యాంకు అమలు చేస్తున్న ఉత్తమ బ్యాంకింగ్ విధానాలు, పూర్తి స్థాయి సిబిఎస్



వ్యవస్థ, ఆర్ టి జి ఎస్/ ఎన్ ఈ ఎఫ్ టి సేవలు, ఏటీఎం నెట్‌వర్క్, సమాచార భద్రతా వ్యవస్థలు, రైతులకు అందిస్తున్న రుణ సేవలు తదితర అంశాలను ప్రతినిధి బృందం పరిశీలించి విలువైన అవగాహన పొందింది.ఈ అధ్యయన పర్యటన ద్వారా సహకార బ్యాంకుల మధ్య విజ్ఞాన మార్పిడి మరింత బలోపేతమై, సభ్యులకు నాణ్యమైన సేవలు, రైతులకు మెరుగైన ఆర్థిక సహకారం, సాంకేతికత ఆధారిత బ్యాంకింగ్ విస్తరణకు దోహదపడుతుందని నెట్టెం రఘురామ్ తెలిపారు.

# ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్ ఇన్‌చార్జ్ డైరెక్టరుగా ఆచార్య మద్దాలి లక్ష్మీనారాయణరావు

నూజివీడు, జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) నూజివీడు క్యాంపస్ ఇన్‌చార్జ్ డైరెక్టరుగా ఆచార్య మద్దాలి లక్ష్మీనారాయణరావు అదనపు బాధ్యతలు స్వీకరించారు.ఈ సంవత్సరం మార్చి 12 నుంచి ఇప్పటివరకు ఆచార్య గోపాలరాజు ఇన్ చార్జ్ డైరెక్టరుగా కొనసాగారు. ఆచార్య మద్దాలి లక్ష్మీనారాయణరావు ప్రస్తుతం ఆర్జీయూకేటీ ఉపకులపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.



విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ మరియు ఒంగోలు క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య సంద్ర అమరేంద్ర కుమార్ సమక్షంలో ఆచార్య మద్దాలి లక్ష్మీనారాయణరావు నూజివీడు క్యాంపస్ డైరెక్టరుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూజివీడు క్యాంపస్ విద్యా, పరిపాలనా కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ క్యాంపస్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని ఆచార్య మద్దాలి లక్ష్మీనారాయణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి డా. లక్ష్మణరావు, అకడమిక్ డీన్ డా. చిరంజీవి ఇంకా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలుపై
# అవగాహన శిక్షణ కార్యక్రమం

కోదూరు, జులై 7 (వార్తా ప్రభ):ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన మరియు పోషక విలువలు కలిగిన మధ్యాహ్న భోజనాన్ని అందించే లక్ష్యంతో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం సక్రమ నిర్వహణపై ఈరోజు స్థానిక జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాల, స్వతంత్రపురంలో ప్రధానోపాధ్యాయులు, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్లు మరియు కుకింగ్ కమ్ హెల్పర్లకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులుచెప్పిన వివరాల ప్రకారం, ప్రతి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యుల పర్యవేక్షణలో విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ ఉదయం 9.45 గంటలకు ప్రధానోపాధ్యాయులు ఫీడ్‌బ్యాక్ టీచర్ నామినేషన్ పూర్తి చేసి, మధ్యాహ్నం 12 గంటలకు నామినేటెడ్ టీచర్ భోజనాన్ని రుచి చూసి, IMMS యాప్ ద్వారా ఫీడ్‌బ్యాక్ తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు.అలాగే ప్రతి నెల 5, 6 తేదీల్లో IMMS యాప్‌లో ఎండీఎం ఇండెంట్ ప్రక్రియను పూర్తి చేసి, వీణవీ రైస్ ,చిక్కిలు, ఎగ్స్ మరియు రాగి జావా, బెల్లం రిసీవ్ చేసుకున్న వెంటనే IMMS యాప్ లో రిసిప్ట్సుసబ్మిట్ చేయాలని అవసరమైన నిల్వలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. IVRS కాల్స్ సందర్భంగా తల్లిదండ్రులు వాస్తవమైన అభిప్రాయాలు తెలియజేసేలా వారికి అవగాహన కల్పించాలని అధికారులు పేర్కొన్నారు.జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుంచి డిస్ట్రిక్ట్ ఎండీఎం సూపరింటెండెంట్ సలీం, సీనియర్ అసిస్టెంట్ హేదయతుల్లా,డేటా అనలిస్ట్ లక్ష్మీనరసింహారావు గార్లు పాల్గొని ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్లు, కుకింగ్ కమ్ హెల్పర్లకు డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజన పథకం అమలుపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 1 టి.వి.ఎం. రాందాస్, మండల విద్యాశాఖ అధికారి 2 కమ్మిల నాంచారయ్య పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, స్వతంత్రపురం ప్రధానోపాధ్యాయులు మెండుఉమామహేశ్వరరావు పర్యవేక్షించారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్లు, కుకింగ్ కమ్ హెల్పర్లు పాల్గొన్నారు.

# మనస్తాపంతో బాలిక ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం, జులై 7 (వార్తా ప్రభ ప్రతినిధి): తల్లి మందలించిందని మనస్తాపంతో ఓ బాలిక ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన ఇబ్రహీంపట్నం భీమరాజు గుట్ట ప్రాంతంలో సోమవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం భీమరాజు గుట్ట ప్రాంతానికి చెందిన బి.మౌనిక (17) తొమ్మిదో తరగతి వరకు చదువుకుంది. ప్రస్తుతం ఇంట్లోనే ఉంటోంది. మాట వినడం లేదని తల్లి మందలించింది. మనస్తాపం చెందిన మౌనిక ఇంట్లో తల్లిదండ్రులు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. బయటకు వెళ్లి వచ్చిన తల్లిదండ్రులు ఆమెను స్థానికంగా ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్డు పై గుంటకు మోక్షం ఎప్పుడో?



జగ్గయ్యపేట జులై 7 (వార్తా ప్రభ) పట్టణంలోని విజయవాడ రోడ్డు చత్రపతి శివాజీ సర్కిల్ నుండి తొర్రగుంట పాలెం – తిరుమలగిరి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుకు టన్నింగ్ లో తీసిన గుంటకు మోక్షం ఎప్పుడో? అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఆ ప్రాంతంలో డ్రైనేజ్ పైప్ కు రంధ్రం పడడంతో గుంటను తీశారు. రెండు నెలలకు పైగా గుంట అలాగే ఉన్న దానిపై అధికారులు కన్నెత్తి చూడడం లేదు. టర్నింగ్ పాయింట్ లో గుంట ఉండడంవల్ల వేగంగా వచ్చే వాహనాలు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. మరియు భారీ వాహనాలు ఆ రోడ్లోకి రావాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గుంటకు భారీకెట్లు కానీ, హెచ్చరిక బోర్డులు కానీ ఏర్పాటు చేయకపోవడం వల్ల, రాత్రిపూట చీకటిలో కనిపించక వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగి వాహనదారులు ప్రాణాలు కోల్పోక ముందే ఆర్ అండ్ బి మరియు మున్సిపల్ అధికారులు స్పందించి గుంటను వెంటనే పూడ్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ప్రకాశం బ్యారేజీ లో చేపల వేట నిషేధం

### జూలై 1 నుండి ఆగస్టు 31 వరకు వేట నిషేధం
### మత్స్యకారులు సహకరించాలని మత్స్యశాఖ అధికారి సి.ఎస్. చక్రాణి



ఇబ్రహీంపట్నం,జులై 07(వార్తా ప్రభ ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చేపల సంతానోత్పత్తి పరిరక్షణ, జల జీవవైవిధ్య సంరక్షణ మరియు చేపల నిల్వల పెంపు కోసం ప్రకాశం బ్యారేజీ పరిధిలో జూలై 1 నుండి ఆగస్టు 31 వరకు చేపల వేటను పూర్తిగా నిషేధించినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి సి.ఎస్. చక్రాణి తెలిపారు.నిషేధ కాలంలో చేపల వేట, చేపల రవాణా లేదా వేటకు సంబంధించిన ఎలాంటి కార్యకలాపాలు చేపట్టరాదని ఆమె సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఆంధ్రప్రదేశ్ ఇన్‌ల్యాండ్ ఫిషరీస్ చట్టం మరియు ఇతర సంబంధిత నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మత్స్యశాఖ సిబ్బంది ప్రకాశం బ్యారేజీ పరిధిలో నిరంతర తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. మత్స్యకారులు నిషేధాన్ని స్వచ్ఛందంగా పాటించి చేపల సంపద పరిరక్షణకు సహకరించాలని, దీనివల్ల భవిష్యత్తులో చేపల ఉత్పత్తి పెరిగి వారి జీవనోపాధి మరింత మెరుగుపడుతుందని ఆమె పేర్కొన్నారు.

### సైబర్ క్రైమ్ నివారణ మీద అవగాహన కల్పించిన రూరల్ డిసిపి బి లక్ష్మీ నారాయణ



జగ్గయ్యపేట జులై 7 (వార్తప్రభ) మండలం ధర్మవరపాడు తండా గ్రామంలో గల రాంకో సిమెంట్ కర్మాగారంలో కార్మికులకు సైబర్ నేరాల పై ఎటువంటి చర్యలు తీసుకోవాలని రూరల్ డిసిపి బి లక్ష్మీ నారాయణ అవగాహన కల్పించడం జరిగింది.సైబర్ నేరాలు పెరుగుతున్న తరుణంలో సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగ ఉండాలని ఆయన అన్నారు.ముఖ్యంగా ఫోన్ లో వచ్చే కొత్త నెంబర్లు,తెలియని వాట్స్ అప్ చాటింగులు,గుర్తు తెలవని వ్యక్తులు పంపించే ఏపికె ఫైల్స్ ఓపెన్ చేయడం,పర్సనల్ అక్కౌంట్ లు,డిటేల్స్ పట్ల జాగ్రత్తలు తీసుకొని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.సైబర్ నేరాల నివారణ కోసం వెంటనే 1930 కి కాల్ చేయాలన్నారు.ఈ సందర్భంగా రాంకో సిమెంట్ కంపెనీ విపి ఫరూక్ మాట్లాడుతూ అనవసరమైన ఫోన్స్, మెసేజ్ లు వల్ల కార్మికులు మోసపోవద్దని, ఏదైన సైబర్ పొరపాటు జరిగితే పోలీసులను సంప్రదించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వరరావు,యస్ఐ సూర్య శ్రీనివాస్,మణికంఠ, పోలీసు సిబ్బంది,రాంకో సిబ్బంది పాల్గొన్నారు.

### కమిటీల ఏర్పాటుకు జనసేన సన్నాహాలు..

#### నలుగురితో ఆడహాక్ కమిటీ ఏర్పాటు
#### స్థానిక ఎన్నికలే టార్గెట్



పెడన జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఇప్పటివరకు సంస్థాగతంగా ఎలాంటి కమిటీలు లేని జనసేన పార్టీ నిర్మాణం పై దృష్టి కేంద్రీకరించింది. ఇందులో భాగంగా గ్రామస్థాయి నుంచి కమిటీల ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇందుకోసం సమాచార సేకరణ నిర్మాణ సారథులు ను ఎంపిక చేశారు. వారి ద్వారా వివిధ పదవులకు గాను దరఖాస్తులను స్వీకరించారు. ఇలా ఉండగా పెడన పట్టణ స్థాయిలో కమిటీలు ఏర్పాటుకు నాయకత్వం రంగంలోకి దిగింది. బందరు ఎంపీ బాలసౌరి అనుచరుడు గరికపాటి శివ ఈ కమిటీ ఏర్పాటుపై దృష్టి పెట్టారు. స్థానిక జనసేన నాయకుడు వరుదు రామకృష్ణ నివాసంలో నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు.గత మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ నుంచి మట్టా శివ పావని కౌన్సిలర్ గా ఎన్నికయ్యారు.రానున్న ఎన్నికల్లో ఈ సంఖ్యను మరింత పెంచేందుకు నాయకులు ఆలోచన చేశారు.ఎన్ని అనేది ప్రస్తుతానికి స్పష్టత లేదు. ఎంపీ బాలసౌరి అనుచరుడు గరికపాటి శివ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు .ఈ కార్యక్రమం లో గరికపాటి శివ నల్లమోతు రఘురామ్ వరుదు రామకృష్ణ మట్టా శివపావని కూనపరెడ్డి రంగయ్య పత్తిపాటి జయకృష్ణ ఎం డి షఫీ కొండయ్య భూపతి చిల్లంకుర్తి సాంబశివరావు దాసరి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కాలనీలో డెంగీ అవగాహన ర్యాలీ



**గుడివాడ,జూలై 7 (వార్తాప్రభ) :** స్థానిక ఎన్టీఆర్ కాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి (యుపిహెచ్‌సి) లో డెంగీ వ్యతిరేక మాసోత్సావాలు సందర్భముగా ర్యాలీ, సమావేశములు నిర్వహించారు. ఈ క్రమంలో దోమల ద్వారా వ్యాపించు వ్యాదులు, ఇంటి పరిసరాలు పరిశుభ్రమగా వున్చుట, నిల్వ నీరు లేకొండ చూడడం శుక్రవారం డ్రై డే పటించుతూ జ్వరం వుంటే ఆసుపత్రి లో పరిక్ష లు చేయిాంచుకోవాలని అవగాహన కార్యక్రమము నిర్వ్హిచాము. ఈ కార్యక్రమము లో ఎంపిహెచ్ఏ బి. కేశవరావు, డబ్ల్యుహెచ్ఎస్ సునీత, వీరమ్మ, దేవకీ, రమణమ్మ, సోని, ఆశలు కుమారి, భవాని, మాధురి, కుసుమ, తాజు పాల్గొన్నారు.

## కొప్పినీడికి ఘన సన్మానం



**కృత్తివెన్ను,జూలై 7 (వార్తాప్రభ) :** పాఠశాలకు అడగగానే విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు తన స్నేహితుని ద్వారా అందజేసిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కప్పినీడి సూర్యప్రకాష్ నుమంగళవారం చినగొల్లపాలెం దీవి లోని మైనవానిలంక ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ మునియా ఉపాధ్యాయులు కేవీ సత్యనారాయణ ఎం మన్సూర్ జి శివపార్వతి బి లక్ష్మి సంపూర్ణ మరియు గ్రామస్తులు దుశ్శాలువతో ఘనంగా సత్కరించడం జరిగింది. వారికి సూర్య ప్రకాష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్యాన్సర్ విద్యార్థిని ఆదుకున్న సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ విద్యార్థులు



**పెడన,జూలై 7 (వార్తాప్రభ) :** పెడనకు చెందిన రాజీవ్ నగర్ కాలనీ నివాసి అంకమరావు కుమారుడు బైలపాటి హర్షవర్ధన్ (13) బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడు తున్నాడు. అతని చికిత్సకు భారీ మొత్తంలో ఖర్చు అవసరం కావడంతో ఆర్థిక సహాయం కోసం అతని తల్లిదండ్రులు మచిలీపట్నం లోని సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పాఠశా లను ఆశ్రయించారు. సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ విద్యార్థులు ఎంతో ఉదారంగా స్పందించి తమ వంతు సహాయంగా రూ. 76,906- విరాళంగా సేకరించారు. మంగళవారం కరెస్పాండెంట్ రెవ ఫాదర్ నక్కా డేవిడ్ రాజు ప్రిన్సిపల్ రెవ సిస్టర్ శిబి ఆంటోనీ చేతుల మీదుగా హర్షవర్ధన్ కుటుంబానికి అందజేశారు. హర్షవర్ధన్ తల్లిదండ్రులు మాట్లాడుతూ ఉదారంగా మానవతా దృక్పథంతో వ్యవహరించిన సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ విద్యార్థులకు ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అన్యాక్రాంత ఉషోదయ భూములకు సిపిఎం పోరాటం మరి ఒక ఉషోదయం



**విస్సన్నపేట,జూలై 7 (వార్తాప్రభ) :** స్థానిక మండలం లోని పుట్రేల గ్రామంలో అన్యక్రాంతం అయిన పేద కుటుంబాల ఉషోదయ భూములను సిపిఎం పోరాట ఫలితంగా రెవెన్యూ శాఖ మంగళవారం సర్వే చేసి గుర్తించిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వి నాగరాజు మీడియా సమావేశంలో తెలియజేశారు. విసన్నపేట మండలం పుట్రేల గ్రామంలో గతంలో ఉషోదయ భూములను 372 ఎకరాల భూమి పేదలకు అసైన్మెంట్ కమిటీ ద్వారా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇవ్వడం జరిగిందని కొంత భూమి అన్యాక్రాంతమైందని 13 ఎకరాల14 సెంట్లు భూమిని సర్వే చేసి లబ్ధిదారులకు హద్దులు చూపించడం సంతోషకరమన్నారు . ఈ కార్యక్రమంలో ఉషోదయ భూముల లబ్ధిదారులు రవి, రమేష్,సుధాకర్ కుమార్, వెంకటేశ్వరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. సంపూర్ణ సాగుకు మౌలిక వసతులు కొరకు జిల్లా అధికారులను కలుస్తామన్నారు.

## లేళ్ళగరువు సొసైటీ లో యూరియా పంపిణీ



**పెడన,జూలై 7 (వార్తాప్రభ) :** గూడూరు మండలం లేళ్ళగరువు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో రైతుల పి ఎ సి ఎస్ అధ్యక్షులు గుడివాడ వెంకటరావు (జీ వి ఆర్ )బుధవారం నాడు ఎరువులు పంపిణీ చేసారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఆధార్ కార్డు ద్వారా యూరియా అందిస్తున్న సంగతి తెలిసిందే. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అవసరం మేరకు ఎరువులు సరఫరా చేస్తున్నామని వెంకటరావు చేశారు. ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ కార్యనిర్వాహణ అధికారి మురళి డైరెక్టర్ కుంభం నాంచారయ్య రైతులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు







**మైలవరం,జూలై 7 (వార్తాప్రభ) :** ఐసీడీఎస్ మైలవరం ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాల్లో ఉన్న 243 అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం పంపిణీ చేశారు. మైలవరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలకు స్టవ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందించే పోషకాహారాన్ని మరింత పరిశుభ్రంగా, సురక్షితం గా తయారు చేసేందుకు ఇండక్షన్ స్టవ్‌లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, అందుకు అనుగుణంగా అంగన్వాడీ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతం గా అమలు చేస్తూ చిన్నారుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ప్రశంసించారు. కేంద్రాల్లో పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పిల్లలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఇండక్షన్ స్టవ్‌ల వినియోగంతో వంట ప్రక్రియ వేగవంత మవడంతో పాటు ఇంధన వినియోగం తగ్గి, పరిశుభ్రమైన వాతావరణంలో ఆహార తయారీ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర ̆మంలో ఏఎంసీ చైర్మన్ పొనకళ్ళ నవ్యశ్రీ,ఇంచార్జ్ ఎంపీడీవో మౌనిక, మైలవరం ప్రాజెక్టు సిడిపివో కె.పుష్పలత,ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగులే ప్రభుత్వానికి వెన్నెముక : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● ఎమ్మెల్యే రాముకు సమస్యల వినతిపత్రం అందించిన జేఏసీ నాయకులు..



**గుడివాడ,జూలై 7 (వార్తాప్రభ) :** ఉద్యోగులే ప్రభుత్వానికి వెన్నెముక అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులకు తమ సమస్యల వినతి పత్రాలు అందించే కార్యక్రమంలో భాగంగా గుడివాడ జేఏసీ ఆధ్వర్యంలో జేఏసీ జిల్లా చైర్మన్ ఆకూరి శ్రీనివాస్, గుడివాడ చైర్మన్ కేపీ రావు, జేఏసీ నాయకులు ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు వేదిక కార్యాలయంలో మంగళవారం ఉదయం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సమస్యలను జేఏసీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. సావదానంగా విన్న ఎమ్మెల్యే రాము సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో ఉద్యోగ వర్గాలకు ప్రభుత్వం చేసిన మంచిని కూడా పట్టించుకోవాలని చెప్పగా.. ప్రభుత్వం అనేక సమస్యలు పరిష్కరించిందని ఆ విషయంలో తమకు ఎటువంటి ఫిర్యాదులు లేవని జేఏసీ నాయకులు తెలిపారు. కాకపోతే కొన్ని ప్రధాన సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని వాటి పరిష్కారం కోసమే తమ విజ్ఞప్తి అని జేఏసీ నాయకులు చెప్పడంతో.. ఆర్థిక పరిస్థితి మెరుగైతే ఉద్యోగ వర్గాల సమస్యలను ప్రభుత్వం తప్పకుండా పరిష్కరిస్తుందని ఎమ్మెల్యే రాము చెప్పారు. తమ సమ-స్యలను సావదానంగా విని సీఎం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే రాము చెప్పడం సంతోషకరమని పేర్కొన్న జేఏసీ నాయకులు ఆయనకు కృతజ్ఞతలు చెప్పారు. పిఆర్సి కమిటీలు వేయడం, పెండింగ్ డిఏలు విడుదల చేయడం, సరెండర్ లీవ్ లు, తదితర ప్రధాన సమస్యలు పరిష్కారం కోసమే తమ విజ్ఞప్తులని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. జేఏసీ నాయకులు డానియల్, పాపయ్య, ప్రసాద్, రామకృష్ణ, కిషోర్, వీరాస్వామి, సత్యనారాయణ, మహేష్, శ్రీనివాస్, విద్యావతి, జ్వాలా కిరణ్, విక్టర్ బాబు, కోటేశ్వరరావు, వెంకటాద్రి, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, క్లాస్ 4 ఉద్యోగులు, ఆర్టీసీ తదితర ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు ఎమ్మెల్యే రామును కలిసిన వారిలో ఉన్నారు.

## సర్ ప్రక్రియ సజావుగా జరగాలి - డిపివో సీతామహాలక్ష్మి

● మైలవరం పట్టణంలో సర్ కార్యక్రమాన్ని వెరిఫికేషన్ చేసిన డిపివో సీతామహాలక్ష్మి





**మైలవరం,జూలై 7 (వార్తాప్రభ) :** సర్ ప్రక్రియ సజావుగా జరగాలని ఎన్టీఆర్ జిల్లా పంచాయతీ అధికారి(డిపివో) సీతామహాలక్ష్మి అధికారులను ఆదేశించారు. మైలవరం పట్టణంలో జరుగుతున్న ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (సర్)ను మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. మైలవరం పట్టణంలో సర్ కార్యక్రమాన్ని డిపివో సీతామహాలక్ష్మి వెరిఫికేషన్ చేశారు. ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రస్తుతం ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారు లు, సిబ్బందికి సూచనలు చేశారు. బీఎల్‌వోలు, అధికారులు ఈసీఐ నియమనిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించాలని, ఎలాంటి ప్రభావాలకు తావులేకుండా నిష్పక్షపాతంగా నిబద్ధతతో సర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడంలో భాగస్వాములు

## గరిటెపల్లి మహేంద్ర కుటుంబాన్ని పరామర్శించి..

● ఆర్థిక సహాయం అందజేసిన నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం





**గుడివాడ,జూలై 7 (వార్తాప్రభ) :** ఒంగోలు నగరంలో ఈనెల రెండవ తేదీన గుడివాడకు చెందిన నాయీబ్రాహ్మణుడు గరిటెపల్లి మహేంద్ర హత్యకు గురైన విషయం తెలిసిందే. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, కృష్ణాజిల్లా, గుడివాడ రూరల్, శేరి వేల్పూరు లోని గరిటెపల్లి మహేంద్ర ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గరిటెపల్లి మహేంద్ర చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా మృతుడు గరిటెపల్లి మహేంద్ర కుటుంబ సభ్యులకు తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ని ఆఫీసులో కలిసి మహేంద్ర కుటుంబాన్ని ఆదుకోవాలని వినతిపత్రం అందించడం జరిగిందని తెలియజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని ప్రభుత్వం దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లి తనవంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు సురవరపు నాగరాజు, మున్నంగి శివ శేషగిరి రావు, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు దేవరపల్లి కోటి, వికృతి పోతురాజు, వడ్డాది ప్రసాద్, గుండి మెడ రఘు, శ్రీకాంత్, దేవరపల్లి స్వామి, కలవ గుంట మోహన్, పాణేశ్వరరావు దేవరపల్లి చిన్న లక్ష్మణ మరియు నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చదువులతోనే సామాజిక ఎదుగుదల : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● జైభీమ్ ఎస్సీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 33 మంది విద్యార్థులకు నగదు పురస్కారాలు..

**గుడివాడ,జూలై 7 (వార్తాప్రభ) :** సమాజంలో పేద కుటుంబాలు ఉన్నత స్థాయికి ఎదగడానికి, సామాజిక మార్పు సాధించడానికి చదువే మార్గమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్పష్టం చేశారు. స్థానిక సత్యనారాయణపురంలోని ఘంటసాల ఫంక్షన్ హాల్ లో జైభీమ్ ఎస్సీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నగదు పురస్కార కార్యక్రమం సోమవారం రాత్రి ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పట్టణంలోని మున్సిపల్ మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో 500లకు పైగా మార్కులు సాధించిన ఎస్సీ విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే రాము సొసైటీ తరఫున నగదు పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. చదువు ఒక్కటే బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపగలదని, ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలు సాధించిన విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని, తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని విద్యార్థులకు సూచించారు. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల మేరకు ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు కాకొల్లు భస్మాకరావు,



ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి రారాజు, కర్ణాటక స్టేట్ ఎస్పి.డేక్కా కిషోర్ బాబు, ఐఎఫ్ఎస్ అధికారి. గెద్దం శేఖర్ బాబు, ఇంటిలిజెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెయ్యేల రాజేష్, తాసిల్దారులు లోకరాజు, రాజ్యలక్ష్మి, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ శ్యాం సన్, జై భీమ్ వెల్ఫేర్ సొసైటీ కార్యవర్గ సభ్యులు, పలువురు ప్రముఖులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక భద్రత కింద 12 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేత



**గుంటూరు,జూలై 7 (వార్తాప్రభ) :** సాంఘిక భద్రతా నిబంధనల ప్రకారం ఉద్యోగాలకు ఎంపికైన 12 మంది అభ్యర్థులకు నియామక ఉత్తర్వులను నేడు ఘనంగా అందజేశారు. ఈ నియామకాలకు సంబం ధించి ముఖ్య కార్యనిర్వాహణాధికారి శ్రీ వి. జ్యోతిబసు ఉత్తర్వులు జారీ చేయగా, ఛైర్‌పర్సన్ చేతుల మీదుగా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ, అర్హత కలిగిన వారికి పారదర్శక విధానంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. ఉద్యోగం పొందిన వారు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ముఖ్య కార్యనిర్వాహణాధికారి శ్రీ వి. జ్యోతిబసు మాట్లాడుతూ, సాంఘిక భద్రతా విధానాల అమలులో భాగంగా అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగ నియామకం పొందిన అభ్యర్థులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. నియామక ఉత్తర్వులు అందుకున్న అభ్యర్థులు తమకు ఈ అవకాశం కల్పించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఏవో లు నిర్మల భారతి ,శ్యాముల్ పాల్, జడ్పీ సిబ్బంది పాల్గొన్నారు

# చిన పాండ్రాక లో రైతులకు శిక్షణ కార్యక్రమం

**కృత్తివెన్ను,జూలై 7 (వార్తాప్రభ) :** కృతివెన్ను మండలం చిన పాండ్రాక గ్రామంలో మంగళవారం నాడు వరిలో సమీకృత పంటల నిర్వహణపై వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నీ కేవీకే ఘంటసాల ప్రధాన శాస్త్రవేత్త శ్రీమతి డి సుధారాణి మరియు ఏ డి ఏ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. వరి పంటలో రసాయనాల వాడకాన్ని తగ్గించి దిగుబడులను పెంచడానికి, నేల ఆరోగ్యం నీటి నిర్వహణ విత్తన శుద్ధి మరియు తెగుళ్ళ నియంత్రణను మిళితం చేసి సమీకృత పంట యాజమాన్య పద్ధతులు పాటించాలి. జీవన ఎరువులు, అజెటో బాక్టర్, ఫోస్ఫో సొల్యూబిలిజింగ్ బ్యాక్టీరియా మరియు పొటాష్ సొల్యూబిలిజింగ్ బ్యాక్టీరియా ఉపయోగం వలన కెమికల్ ఎరువుల వాడకం తగ్గించడానికి దోహత పడతాయి, మొక్కల ఆరోగ్యానికి మరియు సుస్థిర దిగుబడులను సాధించడానికి సమతుల్య ఎరువుల వాడకం, జీవ సంబంధ తెగుళ్ళ నియంత్రణను వ్యవసాయంలో పాటించాలి అని తెలిపారు. కలుపు నివారణకు సాగు లో సాంకేతిక యాంత్రీకరణ పద్ధతులు పాటించాలని కలుపు మందులు




సరైన మందు, సరైన మోతాదులో సరైన సమయంలో సరైన నాజిల్లో పిచికారి చేయాలని పిచికారి చేసే సమయంలో పొలంలో పలుచని నీటి పొర ఉంచాలని,2 రోజుల వరకు నీటిని ఉంచాలని తెలిపారు. విత్తనం వితే 0-3 రోజులలో పెండిమేథాలిన్ 700 ఎం.ఎల్ .కు 20 కేజీ ల ఇసుకతో కలిపి చెల్లాలని సూచించారు, 15 నుంచి 20 రోజుల మధ్య వెడల్పాటి గడ్డి జాతి కలుపు నివారణ కు నామిని గోల్డ్ ( బిస్ పైరీ బాక్ సోడియం) 100 ఎం ఎల్ .ఎకరానికి వాడాలని తెలిపారు. కలుపు మందులు 2 -3 కలిపి కోటటం వలన ప్రయోజనం లేదు అని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్.రమాదేవి మరియు జెర్ సైంటిస్ట్ రేవతి మండల వ్యవసాయ శాఖ అధికారి పీఎం కిరణ్ గ్రామ వ్యవసాయ సహాయకులు, ఏపీ సీఎం ఎఫ్ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు. రైతులు అడిగిన ప్రశ్నలకు సుధారాణి గారు సమాధానం ఇస్తూ వీలుయి న కాలం లో ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచన చేసారు

# విద్యతోపాటు బాలికలు క్రీడల్లోనూ రాణించాలి -ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

● మైలవరం ఎస్ ఎస్ కె పబ్లిక్ స్కూల్ లో బాలికల క్రికెట్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే

● విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికిన స్కూల్ యాజమాన్యం







**మైలవరం,జూలై 7 (వార్తాప్రభ) :** విద్యతోపాటు బాలికలు క్రీడల్లోనూ రాణించాలనీ,నేడు ప్రపంచ స్థాయిలో ఎంతోమంది మహిళా క్రీడాకారులు తమ ప్రతిభను చూపి ఉన్నత శిఖరాలకు ఎదిగారని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు అన్నారు.మైలవరం పట్టణంలోని ఎస్.ఎస్.కె పబ్లిక్ స్కూల్లో నిర్వహిస్తున్న బాలికల క్రికెట్ పోటీలను స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం ప్రారంభించారు. ఇండియా మాజీ క్రికెటర్ (టీమిండియా మాజీ కెప్టెన్) మహేంద్ర సింగ్ ధోనీ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కేకు ను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కట్ చేసి బాలికలకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పోటీలు ప్రారంభించారు. బాలికలలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ పోటీలు విజయవంతం కావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులకు ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని పాఠశాల యాజమాన్యాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం క్రికెట్ మైదానంలోకి వెళ్లిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు బ్యాటింగ్ చేసి పోటీలకు శ్రీకారం చుట్టారు. పాఠశాలలో బాలికల క్రికెట్ పోటీలు ప్రారంభిం చేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే కి విద్యార్థినులు, ఉపాధ్యాయులు హర్షధ్వానాలతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పొనకళ్ళ నవ్య శ్రీ, జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ),ఎస్ ఎస్ కె పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ గొల్లపూడి మోహన్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది,స్ధానిక కూటమి నాయకులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

# తాటి ఉత్పత్తుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ

● నీరా, తాటి బెల్లానికి ప్రోత్సాహం -- కల్లుగీత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కొల్లు రవీంద్ర



**రంపచోడవరం ( పోలవరం),జూలై 7 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని తాటి ఉత్పత్తుల అభివృద్ధికి ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ చేపడుతోందని రాష్ట్ర గనులు, భూగర్భశాఖ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మంగళవారం రంపచోడవరం మండలం పందిరిమామిడి కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన నీరా ప్రోత్సాహం -- తాటి ఉత్పత్తుల అభివృద్ధి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలోని కల్లుగీత కార్మికుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. తాడి బోర్డు ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. మడ అడవుల్లో తాడి చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించడంతో పాటు, తాటి కల్లును నీరాగా, తాటి బెల్లంగా విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చే కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చినట్లే, నీరాకు కూడా ప్రత్యేక బ్రాండ్ గుర్తింపు తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. నీరా ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే సహజ పానీయమని, ప్రజల్లో దీనిపై విస్తృత అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. పందిరిమామిడి కృషి విజ్ఞాన కేంద్రాన్ని 1986లో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ఏర్పాటు చేశారని మంత్రి గుర్తు చేశారు. నిడదవోలు ఉద్యాన పరిశోధన కేంద్రంలో సంప్రదాయ పద్ధతిలో తాటి బెల్లం తయారీ జరుగుతుండగా, పందిరిమామిడి కేంద్రంలో ఆధునిక సాంకేతికతతో తయారీ చేపడుతున్నట్లు తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని, కల్లుగీత కార్మికుల జీవనోపాధి మెరుగుపడేలా అన్ని విధాలా సహకరిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ సిహెచ్ . శ్రీధర్, రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ మాట్లాడుతూ కల్లు నుంచి నీరా ఉత్పత్తిని పైలట్ ప్రాజెక్టుగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నామని, ప్రతి మండలంలో ఉన్న తాడి చెట్లపై సమగ్ర సర్వే నిర్వహించి, తాడి రైతులకు తాటి ఉత్పత్తులపై అవగాహన కల్పించనున్నామన్నారు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ పందిరిమామిడి కృషి విజ్ఞాన కేంద్రం, ఉద్యాన పరిశోధన కేంద్రం జిల్లాకు ఎంతో విలువైన ఆస్తులని అన్నారు. ఆరోగ్యకరమైన జీవన విధానంలో భాగంగా ప్రజలు పంచదారకు బదులుగా తాటి బెల్లం వినియోగించాలని సూచించారు. శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. తాటి బెల్లం, నీరా వంటి ఉత్పత్తుల ప్రయోజనాలను ప్రజలకు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. పోలవరం జిల్లాలో తాడి రైతులతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించాలని సూచించారు. ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ధనుంజయ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 300కు పైగా తాడి జాతులు ఉన్నాయని, వాటి ద్వారా అనేక విలువైన ఉత్పత్తులు తయారవుతున్నాయని తెలిపారు. ఉద్యాన పంటల అభివృద్ధికి విశ్వవిద్యాలయం ద్వారా శాస్త్రీయ పరిశోధనలతో నాణ్యమైన ఉత్పత్తుల తయారీకి కృషి చేస్తున్నామని వివరించారు. శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కె. సత్తిబాబు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌లో కూడా కల్లుగీత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గౌడ కార్పొరేషన్ చైర్మన్ కె. గురుమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో తాటి ఉత్పత్తులకు మంచి మార్కెట్ అవకాశాలు ఉన్నాయని, గీత కార్మికుల సంక్షేమం కోసం మరిన్ని చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం మంత్రి తాటి బెల్లం, నీరా, తాటి తాంద్ర, తాటి ముంజలు, తాటి పూలు, తాటి ఆధారిత పానీయాలు, తాటి ఆకులతో తయారైన హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శన స్టాళ్లను పరిశీలించి, మార్కెటింగ్ అవకాశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. నీరా, తాటి బెల్లం తయారీ యంత్రాలను పరిశీలించి, ప్రజల్లో వాటి పోషక విలువలపై అవగాహన పెంచాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రంలోని తాడి ప్లాంటేషన్‌ను సందర్శించి, తాడి సాగు విస్తరణ, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ద్వారా కల్లుగీత కార్మికులు, తాడి రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పెరికల సంఘం చైర్మన్ వి. వీరభద్రరావు, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ చైతన్య మురళి, ఈఎస్ శ్రీలత, ఏఈఎస్ సుబ్రమణ్యం, అసిస్టెంట్ కమిషనర్ ఎం. వినయ్ బాబు, ఓఎస్డీ జవాలీ ఆల్ఫాన్స్, రంపచోడవరం ఆర్డీఓ కె. స్వాతి, డీఎస్పీ అశ్రఫ్ అలీ, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, కేవీకే కోఆర్డినేటర్ గోవర్ధన్, డాక్టర్ మమత, ఏపీఐఐసీ డైరెక్టర్ పెద్దిరాజు, మైనార్టీ డైరెక్టర్ షేక్ సుభాని, గౌడ డైరెక్టర్ వై. నారాయణ గౌడ్, మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు, శాస్త్రవేత్తలు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కల్లుగీత కార్మికులు, తాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక లోడు లారీలపై రవాణా శాఖ దాడి

## -65 టిప్పర్లు సీజ్ చేసిన కాకినాడ రవాణా శాఖ అధికారులు





**కాకినాడ,జూలై 7 (వార్తాప్రభ) :** నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో వెళ్తున్న వాహనాలపై కాకినాడ రవాణా శాఖ అధికారులు ఉక్కుపాదం మోపారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన తనిఖీల్లో సుమారు 65 టిప్పర్ లారీలను సీజ్ చేసినట్లు జిల్లా ఉప రవాణా శాఖ కమిషనర్ శ్రీధర్ వెల్లడించారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే డ్రైవర్లను గుర్తించి, వాహనాలను సీజ్ చేయడంతో పాటు వారిపై క్రిమినల్ చట్టం కింద కేసులు నమోదు చేస్తాం.జిల్లాలోని సుమారు 1,652 స్కూలు బస్సులను తనిఖీ చేశాం. నిబంధనలు పాటించని, కనీస సౌకర్యాలు లేని బస్సులకు నోటీసులు జారీ చేశాం. అతివేగంతో వెళ్లే, సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసి, వాటి యజమానులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని,రోడ్డు ప్రమాదాల బారిన పడిన బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడిన వారికి రూ. 15,000 పారితోషికం అందిస్తున్నాం అన్నారు. మరణాల రేటును తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు,అవగాహన కార్యక్రమాలు ప్రవేశపెట్టినప్పటికీ ప్రమాదాలు తగ్గకపోవడం విచారకరం. ఒత్తిడితో, సరైన విశ్రాంతి లేకుండా ప్రయాణాలు చేయడంవల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదకరమైన మలుపుల వద్ద జాగ్రత్తగా వాహనాలు నడపాలి. ప్రమాదం అనేది ఒక్క వ్యక్తికే పరిమితం కాదు,అది ఒక కుటుంబం మొత్తాన్ని రోడ్డున పడేస్తుందని వాహనదారులు గ్రహించాలి.?ఈ కార్యక్రమంలో ఆర్టీవో మురళీకృష్ణతో పాటు పలువురు రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ ఉప కమిషనర్ గా లీలా కుమార్



**పెనుగంచిప్రోలు, జూలై 7 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ ఇన్ చార్జి ఉప కమిషనర్ గా అదనపు భాద్యతలు జి వి డి ఎన్ లీలా కుమార్ స్వీకరించారు. వారికి మంగళవారం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందజేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఈవో జంగం శ్రీనివాస రావు, సూపర్డెంట్ సత్య నారాయణ,కార్యాలయ సూపర్ డెంట్ రాజు, ఇంజనీర్ విభాగం ఏ. ఇ. రాజు, జంగం ప్రసాద్ బత్తుల కృష్ణ మోహన్, తుంగ శశి కాపుర్,నాగరాజు అధికారులు పాల్గొన్నారు.

## కాకులపాడులో విషాదం..

## రోడ్డు ప్రమాదంలో గాయపడి టీడీపీ కార్యకర్త మృతి



**హనుమాన్ జంక్షన్, జూలై 7 (వార్తాప్రభ) :** కాకులపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త సిరివరపు సుబ్రహ్మణ్యేశ్వర రావు (60)రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మంగళవారం (07-07-2026) సాయంత్రం మృతి చెందారు. ఈ నెల 5వ తేదీ రాత్రి దంటగుంట్ల సమీపంలో బైక్‌పై ప్రయాణిస్తుండగా ఆయనకు రోడ్డు ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడిన ఆయనను వెంటనే చిన్న అవుటుపల్లి లోని పిన్నమనేని సిద్ధార్థ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ 7వ తేదీ మధ్యాహ్నం ఆయన కన్నుమూశారు. కాగా, ఆయన భార్య రెండేళ్ల క్రితం క్యాన్సర్ వ్యాధితో మరణించారు. సుబ్రహ్మణ్యేశ్వర రావుకు ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో కాకులపాడు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఆర్.వి.ఎల్. కు ఆరోసారి ఉత్తమ నటుడు అవార్డు







**గుడివాడ,జూలై 7 (వార్తాప్రభ) :** ఎస్.వి. రంగారావు కళా ప్రవంతి 12వ వార్షికోత్సవ సందర్భంగా కాకినాడ దంటు కళాక్షేత్రంలో నిర్వహించిన జాతీయస్థాయి నాటిక పోటీల్లో కృష్ణ ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ గుడివాడ ద్వారబంధాల చంద్రయ్య నాయుడు నాటిక ద్వితీయ స్థానం నాయకుడిగా (హీరో) ఉత్తమ నటుడిగా ఆరోసారి అవార్డు అందుకోవడం అదే విధంగా యువ దర్శకుడు పెద్దిబోయిన కృష్ణ హితేష్ కు ఉత్తమ దర్శకునిగా అవార్డులు రావడం 32 మంది కళాకారులతో ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి స్వాతంత్ర సమరయోధులు రంప విప్లవ నిర్మాత., బ్రిటిష్ వారిని గడగడల్లాడించిన యోధుడు పాత్రను ఆర్వీఎల్ నరసింహారావు అద్భుతంగా నటించడం జరిగింది. అందరూ నటులు పోటీపడి నటించడంతో గుడివాడ ఖ్యాతి కాకినాడ చారిత్రక నగరం నందు విరాజిల్లింది.పి.వి. సత్యనారాయణ కృషి ఎలక ట్టలేనిదని సభ్యులను పిన్నమనేని భూపతి రాయుడు గారు, నందివాడ మండల విద్యాశాఖ అధికారులు గూడపాటి డేవిడ్ రత్నరాజు , కొల్లూరి శ్రీనివాస రావులు, దావులూరి సురేంద్రబాబు, యార్లగడ్డ సత్యనారాయణ, నెరుసు చింతయ్య, ఏఎస్.వి.ప్రసాద్, మట్ట రాజా, నరహరిశెట్టి ప్రసాద్, ఎనికె గోపి, ముత్యాల నాగేశ్వరరావు తదితరులు అభినందించారు.

# ఉమ్మడి కృష్ణా జిల్లా ఎమ్మెల్సీ అవకాశం యాదవ సామాజిక వర్గానికి కేటాయించాలి..

●ఏర్పడిన రాజకీయ సూన్యత భర్తీ అయ్యేనా.. ● గంపెడాశతో ఎదురు చూపులు



**పెడన,జూలై 7 (వార్తాప్రభ) :** ఉమ్మడి కృష్ణా జిల్లా రాజకీయ చరిత్రలో తెలుగుదేశం పార్టీ యాదవ సామాజిక వర్గానికి గతంలో అనేక పదవులు ఇచ్చి గౌరవించింది. ఇది గతం. గత కొన్ని సంవత్సరాలుగా జిల్లాలో యాదవ సామాజిక వర్గంలో రాజకీయ శూన్యత ఏర్పడింది. గత చారిత్రాత్మక సంప్రదాయాన్ని మరోసారి కొనసాగించవలసిన అవసరం ఏర్పడిందని యాదవ సామాజిక వర్గం భావిస్తుంది. గత కొంతకాలంగా జరుగుతున్న పరిణామాల వల్ల ఈ వర్గంలో కొంత నిరాశ నెలకొంది.ఈ నేపథ్యంలో రానున్న ఎమ్మెల్సీ అవకాశాన్ని ఉమ్మడి కృష్ణా జిల్లా యాదవ సామాజిక వర్గానికి కల్పిస్తే అన్ని అపోహలు తొలగిపోతాయి. బీసీ వర్గంలో ఈ కులానికి అగ్ర తాంబూలం వుంది.పదవి కోసం కాకుండా ఇది యాదవుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశంలా మారింది. దశాబ్దాలుగా పార్టీకి అండగా నిలిచిన సామాజిక వర్గానికి గుర్తింపు ఇవ్వవలసిన అవసరం ఎంతయినా వుంది.గతంలో బొర్రా వెంకట స్వామి కేపీ రెడ్డియ్య బచ్చుల అర్జునుడు లాంటి వారిని చట్ట సభలకు పంపి టీడీపీ గుర్తింపు నిచ్చింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో యాదవ సామాజిక వర్గం కూటమి లోని పార్టీలకు అండగా నిలిచిన విషయాన్ని మరువరాదు.ఈ దృష్ట్యా రానున్న ఎమ్మెల్సీ అవకాశాన్ని యాదవ సమాజానికే కల్పించ వలసిన అవసరం లేదా....? అని పలువురు ప్రశ్నిస్తున్నారు .బచ్చుల అర్జునుడు మరణంతరం సామాజిక వర్గంలో కొంత రాజకీయ సూన్యత ఏర్పడిందనడం లో సందేహం లేదు. జిల్లాకు చెందిన కేపీ సారథి పక్కజిల్లాకు తరలి వెళ్లి మంత్రి అయిన సంగతి తెలిసిందే.వీరి స్థానాన్ని భర్తీ చేసే నాయకులు జిల్లాలో లేకపోలేదు. అధిష్టానం దృష్టిపెట్టడమే తరువాయి.

# జగన్ పిచ్చి చేష్టలను ప్రజలు గమనిస్తున్నారు

● మావిగన్ కాదు..జగన్ మాయాగన్ ●జంగాలపల్లిలో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు





**మైలవరం,జూలై 7 (వార్తాప్రభ) :** జగన్ పిచ్చి చేష్టలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారనీ,మావిగన్ కాదు అది జగన్ మాయాగన్ అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు ఎద్దేవా చేశారు.మైలవరం మండలంలోని చంద్రగూడెం గ్రామపంచాయతీ శివారు జంగాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మంగళవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని, రాష్ట్ర విభజన అనంతరం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నామని తెలిపారు. 2014లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో పరిపాలన ప్రారంభించి, అమరావతి రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాల భూములను సమీకరించి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నా రు. 2019లో అధికారంలోకి వచ్చిన మాజీ మ-ఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమరావతి అభివృద్ధిని నిలిపివేసి, మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని వెనక్కి నెట్టారని విమర్శించారు.2024 ఎన్నికల్లో ప్రజలు జగన్‌కు గట్టి తీర్పు ఇచ్చారని, ప్రస్తుతం మళ్లీ అమరావతి పై విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాజధాని అభివృద్ధికి భారీ నిధులు సమకూరుతున్నాయని తెలిపారు.రానున్న ఎన్నికల్లో కూడా అభివృద్ధిని కొనసాగించే ప్రభుత్వానికే ప్రజలు మద్దతు ఇవ్వాలని, రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించే శక్తు లను ప్రజలు తిరస్కరించాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మైలవరం ఏఎంసి చైర్మన్ పొనకళ్ళ నవ్య శ్రీ, తహశీల్దార్ అబ్దుల్ దరియ, ఇంచార్జ్ ఎంపీడివో మౌనిక,చంద్రగూడెం పీఏసీఎస్ చైర్మన్ మోర్ల వెంకట రోశాలు,కూటమి నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరులో ఆటో డ్రైవర్లకు ఎస్సై రాజు కౌన్సెలింగ్



**తిరువూరు,జూలై 7 (వార్తాప్రభ) :** నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధత, శాంతి భద్రతల కోసం తిరువూరు సెక్టర్-2 ఎస్సై రాజు ఆటో డ్రైవర్లతో ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి రాష్ డ్రైవింగ్ చేయరాదు. ప్రయాణికుల భద్రతే ముఖ్యం రోడ్డుపై మీ ఎదురుగా ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి రాత్రి సమయంలో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు కదిలితే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలి ప్రజల భద్రతకు అందరం భాగస్వాములమని, చిన్న సమాచారం కూడా పెద్ద నేరాలను అరికడుతుందని ఎస్సై తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

## బంగారు కుటుంబాలకు మందుల పంపిణీ...




గుడ్లవల్లేరు:జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి) మండలంలోని కూచికాయలపూడి, శేరీ కల్వపూడిలో పేద కుటుంబాల్లో వివిధ రుగ్మతలతో అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నెలకు సరిపడా మందులను పంపిణీ చేశారు. పీ4(పబ్లిక్-- ప్రైవేట్ -- పీపుల్ -- పార్టనర్‌షిప్) ప్రాజెక్టులో భాగంగా క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు మండలంలోని డోకిపర్రు గ్రామంలో బంగారు కుటుంబాలకు ఈ మందుల సహాయం చేస్తున్నారని ఆ సంస్థ పీ4 ప్రాజెక్ట్ మేనేజర్ బి.చింతయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.రఘురామ్ పేర్కొన్నారు. పి4 ప్రాజెక్ట్‌లో భాగంగా మార్గదర్శి మెయిల్ కంపెనీ సహకారంతో ఏపీఎంఏఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో బంగారు మిత్రలు పాల్గొని కుటుంబ సభ్యులకు మందులను అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఈ సహాయం తమ ఆరోగ్య అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సమాజ సేవలో భాగంగా మెయిల్ క్రిష్ణారెడ్డి నిర్వహించిన ఈ కార్యక్రమం వేనోళ్ల కొనియాడబడుతుంది.

## బెరాకా స్వస్థత నందు రొట్టెల పండగ




కాకినాడ రూరల్ జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి) స్థానిక ఏపీ త్రయం లో బెరాక స్వస్థత నందు వ్యవస్థాపకుడు రెవరెండ్ బి దివాకర్ ఆధ్వర్యంలో రొట్టెల పండగ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికుడిగా రెవరెండ్ డాక్టర్ షద్రక్ పాల్గొని క్రీస్తును ఉద్దేశించి ఆయన మాట్లాడారు అనంతరం రెవరెండ్ బి దివాకర్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా దేవుడు దర్శనము మేరకు ప్రతి సంవత్సరం అనాధ పిల్లలకు పుస్తకాలను పెన్నులు మరియు పెన్సిళ్లు అదేవిధంగా బట్టలు పంపిణీ చేస్తున్నామని ఆయన తెలియజేశారు అంతేకాకుండా ఈ బెరాకా సస్తాలనందు ప్రతి ఏటా కుష్టురోగుల పరిచర్య బ్లైండ్ పరిచర్య వెధవరాన్ల పరిచర్య అంతేకాకుండా ప్రతి నెల కూడా కొంతమంది సేవకులను సేవకురానులకు 500 రూపాయలు సహకారం అందిస్తున్నట్లు తెలియజేశారు మరియు గుడ్డి చెవిటి మూగ వ్యక్తులకు ప్రతినెలా 500 రూపాయలు కానుకగా ఇస్తున్నట్లు ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమం అనంతరం ఈ సదస్సులో పాల్గొన్న అందరికీ ప్రత్యేకమైన ప్రార్థన లు మరియు స్వస్థత వరాలను అందరిని ఆశీర్వదించారు రొట్టెలు స్వీట్లు లు అదేవిధంగా ప్రేమ విందును ఏర్పాటు చేశారు

## ఘనంగా మాజీ జడ్పీ ఛైర్మన్ సెంటర్ సత్యనారాయణ జయంతోత్సవం



నూజివీడు, జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)కృష్ణా జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు సుంకర సత్యనారాయణ శతజయంతి కార్యక్రమం నూజివీడు మండలంలోని వెంకటాద్రి పురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అన్నవరం గ్రామ ఎంపీటీసీ దువ్వూరి వెంకయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామంలోని సుంకర విగ్రహానికి ఆయన కోడలు విశాలాక్షి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు .అనంతరం జరిగిన సభలో చలసాని వెంకట రామారావు మాట్లాడుతూ నిబద్ధతగల నేతగా సుంకర వ్యవహరించే వారన్నారు. కృష్ణాజిల్లా అభివృద్ధిలో ఆయన పాత్ర చిరస్మరణీయమన్నారు.సొంత ఆస్తులను సైతం ప్రజల వినియోగార్ధం త్యాగం చేసిన చరిత్ర సుంకర ది అన్నారు.ఎంతోమంది నేతలను తయారు చేసిన ఘనత సుంకర సత్యనారాయణకు దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. నేటి రాజకీయాలలో సుంకర సత్యనారాయణ వంటి నేత మచ్చుకైనా కానరావడం లేదని,ఎటువంటి స్వార్ధం లేకుండా ప్రజాసేవ చేసిన సుంకర సత్యనారాయణ ఆదర్శనీయుడు అన్నారు.సుంకర కుటుంబ సభ్యురాలు, ఆయన కోడలు విశాలాక్షి మాట్లాడుతూ వెంకటాద్రి పురం గ్రామంలో గ్రామ అభివృద్ధి కోసం సుంకర సత్యనారాయణ చూపిన బాటలో తమ కుటుంబం చేయూతనందిస్తుందని పేర్కొన్నారు.ఈ శత జయంతి సందర్భంగా గ్రామంలోని యూపీ స్కూల్, అంగన్వాడి విద్యార్థులకు విద్యావసరాలు నిమిత్తం పుస్తకాలు,ఇతర సామాగ్రిని అందించారు. సుంకర సత్యనారాయణ గారు పుట్టింది పెరిగింది ఉంగుటూరు మండలం పునుగుమోడైన ఈ వెంకటాద్రి పురం గ్రామానికి బంధుత్వం సన్నిత సంబంధాలు ఉన్నాయని వారి భూములు కూడా ఇక్కడ ఉండే అని ఈ గ్రామాల్లో బడికి, గుడికి,పాల కేంద్రం,ఆసుపత్రికి పిల్లలు ఆడుకోవడానికి ఆటో స్థలము ఉచితంగా అందజేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వేములపల్లి శ్రీమన్నారాయణ, చలసాని సూర్యనారాయణ, అక్కినేని సుబ్రమణ్యం, ఆలూరి రాఘవరావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నిమ్మగడ్డ నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సారధి సహకారంతో దివ్యాంగులకు ట్రై సైకిల్ అందజేత



నూజివీడు, జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)నూజివీడు మండలానికి చెందిన కొంతమంది దివ్యాంగులకు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార ఒ పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సహకారంతో 10 ట్రై సైకిళ్లను తెలుగుదేశం పార్టీ నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా లబ్ధిదారులు మంత్రి కొలుసు పార్థసారథి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమలాంటి దివ్యాంగుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ భాగస్వామ్యంతో కనుమరుగవనున్న దస్తావేజు లేఖర్లు



అమలాపురం జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి) రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రైవేట్ భాగస్వామ్యంతో దస్తావేజు లేఖర్లుకనుమరుగవనున్నారు. బ్రిటీష్ కాలం నాటి నుండి సబ్-రిజిస్ట్రారు కార్యాలయ అరుగులపై చేతివ్రాతనే జీవనధారంగా చేసుకుని క్రయ విక్రయదారుల దస్తావేజు లేఖర్లు దస్తావేజులను వ్రాసేవారు. నాటి నుండి నేటికీ అవే దస్తావేజులు చెక్కుచెదరకుండా ప్రాచుర్యంలో ఉన్నాయి.ఇటీవల రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామయ్యం(పిపిపి)లో ప్రభుత్వం ప్రకటించాడాన్ని ప్రైవేట్ దస్తావేజు లేఖర్లు, సహాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లోగల మండల కేంద్రాల్లో ఉన్న సబ్ రిజిస్టారు కార్యాలయాల్లో ఈ విధానం వల్ల ప్రజలు,క్రయ,విక్రయదారుల్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా ప్రైవేట్ భాగస్వామ్యం అవడంతో దస్తావేజుకు అదనంగా 2వేలు చెల్లించాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. దీనివల్ల ప్రజలనుండి ప్రభుత్వం పై పూర్తి వ్యతిరేకత వ్యక్తమవుతుంతోంది. బ్రిటీష్ కాలం నాటి నుండి దస్తావేజు లేఖర్లు, సహాయకులు ఇలా అనేక మంది ఈ వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం దస్తావేజు లేఖర్లతో సంబంధం లేకుండా ప్రైవేటు రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు ప్రారంభిశీచడంతో దస్తావేజు లేఖరులు, సహాయకులు రోడ్డునపడే పరిస్థిలు నెలకొన్నాయి. క్రయ,విక్రయదారులకు మధ్య లేఖర్లు వారది గా ఉంటూ ప్రైమ్-2లో రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ సజావుగా కొనసాగుతుంది. పిపిపి విధానంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఫిల్ ఇన్ ద బ్లాంక్స్‌లో దస్తావేజును రూపొందిస్తారని క్రయ విక్రయదారులలో అపోహకులు నెలకొన్నాయి. పబ్లిక్,ప్రైవేట్ భాగస్వామ్యలో జి.ఓ.నెం.396 కూటమి ప్రభుత్వం విడుదల చేయడంతో దస్తావేజు లేఖర్లు,సహాయకులు ఆందోళనబాట పట్టారు. అన్నీ జిల్లా కేంద్రాలలో గల సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధిలో గల లేఖర్లు, సహాయకులు, టైపిస్టులు పెన్ డౌన్ కి సిద్ధమవుతున్నారు.

## ప్రతి ఒక్క ఓటును ఒడిసి పడదాం

### ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్ టి యు సి ఎగ్జిక్యూటివ్ నెంబర్ సానం సతీష్



విస్సన్నపేట జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఓటు అనే వజ్రాయుధాన్ని అందరూ సక్రమ మార్గంలో వినియోగించుకోవాలని ఓటు అంటే కేవలం ఒక గుర్తు పెట్టడం కాదని ఇది ప్రజాస్వామ్యానికి ఉన్న అతి పెద్ద శక్తిని వజ్రం ఎంత చిన్నది అయినా దానికి ఉన్న విలువ ఎంత పెద్దదో అంతకన్నా వెయ్యంతల గొప్పతనం ఓటుకున్నది అని వైసీపీ టీయుసీ నెంబర్ సానం సతీష్ అన్నారు. ఓటు ఓటు కలిస్తేనే నెలవంక చంద్రుని వలె దినదిన ప్రవర్తమానం చెందుతూ పౌర్ణమి నాటికి సంపూర్ణ చంద్రుడు ఏర్పడినట్లు ఎన్నికల సమయానికి పోలింగ్ బూత్ లలో అత్యధిక మెజార్టీ అన్నదమ్ములు అక్క చెల్లెమ్మలు అవ్వ తాతల ఆశీస్సులతో ఒక రాజకీయ పార్టీకి వస్తుందని ఆయన చెప్పారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి నాయకుడిని ఎన్నుకునే హక్కు మన రాజ్యాంగం ఇచ్చిందని రాజును చేసి గద్దెనెక్కించిన దించిన ఓటు కే ఉన్నదని సమాజంలో మంచి మార్పు తీసుకురావాలంటే ఓటు అనే వజ్రాయుధం తోనే సాధ్యమవుతుందన్నారు. నా ఒక్క ఓటుతో ఏమవుతుందని ఎవరు అనుకోవద్దని ప్రతి ముత్యం కలిస్తేనే ఒక దండ అవుతుందని ప్రతి వజ్రం పొదిగితేనే వజ్ర కిరీటం అవుతుందని పోటీ అభ్యర్థి ఎలాంటివాడు మేనిఫెస్టో ఏమిటి పనితీరు చూసి ఓటు వేయాలని భావోద్వేగాలతో ఓటు వేయడం సరి కాదని ఆయన చెప్పారు. ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే ఎన్నుకునే ఈ ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడు చేతిలో ఉండే అతి పెద్ద మిస్సైల్ పవిత్రమైన ఓటు అని దాన్ని సరిగా ఉపయోగిస్తేనే మన ఊరు మన రాష్ట్రం మన దేశం బాగుపడుతుందని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తమ ఓటును తాము కాపాడుకోవాలన్నారు.

## ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బోడె కి కృతజ్ఞతలు తెలిపిన కుందేలు గ్రామస్తులు



కంకిపాడు జులై 7 (వార్తా ప్రభ, ప్రతినిధి)ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే బోడె ప్రసాద్ దీర్ఘకాలికంగా సమస్యగా ఉన్న కుందేరు వంతెన నిర్మాణానికి ఏడు కోట్లు నిధులు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించడంలో చేసిన కృషికి కుందేరు పరిసర గ్రామాల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. మండలంలోని కుందేరు గ్రామంలో 2014 -19 సంవత్సరాలు బోడె ప్రసాద్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రావేస్ కాలవ పై వంతెన నిర్మాణానికి అప్పటి ఆర్ అండ్ బి మంత్రి నుంచి ఆరు కోట్లు నిధులు కేటాయించిన ముందు నిర్మాణ పనులు చేపట్టి వేగవంతంగా 80 శాతం పూర్తి చేశారు. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పేర్చకపోవడంతో ఎక్కడ పనులు అక్కడే ఆగిపోయాయి. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఎన్నికల సమయంలో గ్రామానికి వచ్చినప్పుడు వంతెన నిర్మాణ పనులు చేపట్టిన తర్వాతే గ్రామానికి వస్తానని మాట ఇచ్చి అన్న మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆర్ అండ్ బి శాఖ మంత్రి జనార్దన్ రెడ్డి సహకారంతో వంతెన పునర్నిర్మాణానికి 7 కోట్లు మంజూరు చేయించారు. దీంతో కుందేరు గ్రామస్తులు, వంతెన పై రాకపోకలు సాగించే పరిసర గ్రామాల ప్రజలు ఆనందంతో టపాసులు కాల్చి,మిఠాయిలు పంచుకొని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు జంపాన వెంకటేశ్వరరావు, కుందేరు కేడిసిసి బ్యాంక్ ఛైర్మన్ చలసాని వెంకటేశ్వరరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మొవ్వ కొండ, గ్రామ్ పార్టీ అధ్యక్షుడు శేషుబాబు, టిడిపి కార్యకర్తలు, యువకులు, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పర్యావరణ ప్రజా అభిప్రాయ సేకరణ సదస్సు తూతూ మంత్రం

### ప్రజా సమస్యలు గాలికి
### ప్రజలకు మారని తల రాతలు
### గిరిజనులు రైతులు ఆవేదన



రౌతులపూడి జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)రౌతులపూడి మండలం లో ఎస్ పైడిపాల జల్దాం గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న పర్యావరణ ప్రజాభి సేకరణ సదస్సు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జెసి అపూర్వ భరత్ మరియు ఆర్డిఓ కృష్ణమూర్తి పొల్యూషన్ అధికారి సూర్య కళ పాల్గొన్నారు రౌతులపూడి ఎమ్మార్వో నరేష్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి రాఘవపట్నం జల్దం ఎస్ పైడిపాల పంచాయతీలలో సర్వేనెంబర్ 39 లో శారద కిరణ్ మినరల్స్ 5.5 హెక్టార్లు కనకదుర్గ మినరల్స్ 2.0 హెక్టర్లు సర్వే నెంబరు 15 బైపి 2.07 యాక్టర్లు తేజస్విని స్టోన్ క్రషర్ మరియు సర్వే నెంబరు 15 బై పి లో 3.96లకి టెర్రర్ మైనర్స్ అండ్ మినరల్స్ ఎల్ఎల్పి కి సంబంధించిన ఈ నాలుగు రోడ్ అండ్ మెటల్ సంబంధించిన దరఖాస్తు పొల్యూషన్ సంబంధించిన దరఖాస్తు చేసుకోగా లైసెన్స్ దక్కించుకుంది తదితర ఆయా గ్రామ ప్రజలు రైతులు పాల్గొనగా ఇప్పటికీ కొన్ని వందల లైసెన్స్ కొరకు రోడ్డు మెటల్ క్వారీలు తమ తమ లీచ్ పర్మిషన్ కొరకై దరఖాస్తు చేసి వేల హెక్టార్లలో ఈ యొక్క గిరిజన గ్రామాల పై ఉన్న పర్వతాలను పిండి చేసి పెద్దల అండదండలు చూసుకుని కోట్లాది రూపాయలను దోచుకుని పట్టుకెళుతుంటే చూస్తూ ఉండడం తప్ప ఏమి చేయలేని అసమర్ధ జీవితంగానే మిగిలిందని ఆయాగామా ప్రజలు వాపోయారు ఎన్నో సమస్యలు ఇటువంటి పబ్లిక్ ప్రజాభి సేకరణ సమయంలో అధికారులకు వేడుకున్న తూతూ మంత్రంగానే ఈ సమావేశాలు జరుగుతున్నాయి తప్ప ప్రజలకి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు కానీ గ్రామాల్లో ఉన్న ఉపాధి అవకాశాలు కానీ ఏమీ లేవని వీటిని మేము తిరస్కరిస్తున్నామని ఆయా గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు కాకినాడలో అభివృద్ధి జరిగింది విశాఖలో అభివృద్ధి జరిగింది అని చెప్పి మాటలు తూటలుగా మాట్లాడిన పరిమితవుతుంది తప్ప ఒరిగింది ఏమీ లేదని ఆయా గ్రామ ప్రజలు వాపోయారు దయచేసి మా గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని అలాగే ఆసుపత్రి కల్పించాలని ప్రజలకు ఉపాధి అవకాశం కల్పించాలని ప్రజలు తెలిపారు అలాగే ఈ సర్వే నంబర్లు సాగు చేస్తున్నటువంటి కింది రైతులు ఎవరైతే ఉన్నారో వారు వద్దనుండి వినతిపత్రం తీసుకుని అక్కడ మాకు పంటలకు అలాగే పశువుల పాకలకు మాకు నష్టపరిహారంతో పాటు అభయం కల్పించవలసిందిగా అధికారులకు తెలియజేశారు ఈ విషయాలను పనులను పరిణాలకు తీసుకున్న ఆర్డీఓ మరియు సూర్య కళ మేము పై అధికారులకు తెలియజేసి ప్రజల యొక్క అన్ని సమస్యలను అన్నిటికీ మైనింగ్ యాజమాన్యం భరిస్తుందని తద్వారా అలా చేయలేని పక్షంలో వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని వీటన్నిటికీ బాధ్యత వహించవలసిందిగా మైనింగ్ అండ్ మినరల్స్ పర్మిషన్ తీసుకున్న ఆయా యాజమాన్యానికి ఆర్డీవో కృష్ణమూర్తి జేసి భరత్ తెలియజేశారు ఈ కార్యక్రమానికి పరిమితికి మించిన ప్రజలు మాత్రమే హాజరు అయ్యారు.

## విద్యార్థులు విద్యలోనే కాక క్రీడల్లో వ్యక్తిత్వాన్ని పెంచుకోవాలి

### అంతర్ కళాశాల అండర్ గ్రాడ్యుయేట్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎన్టీఆర్ వైద్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్



తిరుపతి, జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర మెడికల్ కళాశాల (ఎస్వీఎంసీ)లో మంగళవారం నిర్వహించిన అంతర్ కళాశాల అండర్ గ్రాడ్యుయేట్ క్రికెట్ పోటీలను డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యలోనే కాకుండా క్రీడల్లోనూ రాణించి సమగ్ర వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. వైద్య విద్యార్థులు విద్యా ప్రతిభతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.అనంతరం కళాశాల అధ్యాపకులు, పీజీ మరియు అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులతో ముఖాముఖి సమావేశమై వారి విద్యాభ్యాసం, వైద్య విద్యలో నాణ్యత, పరిశోధన అవకాశాలు, భవిష్యత్ లక్ష్యాలపై చర్చించారు. సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో ఉత్తమ వైద్యులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, వైద్యులు, పీజీ మరియు అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో శరభయ్య యాదవ్ విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం, టీటీడీతో చర్చలు

### సానుకూలంగా ముందుకు సాగుతున్న ప్రక్రియ: గొల్ల నరసింహ యాదవ్



తిరుపతి, జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి) తిరుమలలో తొలి సన్నిధి గొల్ల శరభయ్య యాదవ్ విగ్రహ ప్రతిష్ఠాపన అంశంపై రాష్ట్ర ప్రభుత్వం, టీటీడీ అధికారులతో చర్చలు కొనసాగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ తెలిపారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు భారతదేశవ్యాప్తంగా ఉన్న యాదవుల మనోభావాలను గౌరవిస్తూ ఈ అంశంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తోందన్నారు. 2025 ఏప్రిల్ 17న జరిగిన ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ తొలి జనరల్ బాడీ సమావేశంలో తిరుమలలో శరభయ్య యాదవ్ విగ్రహం ప్రతిష్ఠాపన, ఆయన పేరుతో పీఠం ఏర్పాటు, అలాగే సన్నిధి గొల్ల కైంకర్యాలు నిర్వహిస్తున్న యాదవులకు డిప్యూటీ ఈవో స్థాయి వేతన భత్యాలు కల్పించాలని తీర్మానించి రాష్ట్ర ప్రభుత్వం, టీటీడీ బోర్డుకు పంపినట్లు వెల్లడించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు, టీటీడీ బోర్డు సహకారంతో ఇప్పటికే తిరుమలలో ఒక వీధికి శరభయ్య యాదవ్ పేరు నామకరణం జరిగిందన్నారు. విగ్రహం, మఠం ఏర్పాటుకు సంబంధించి టీటీడీ అదనపు ఈవో, ఛైర్మన్‌కు వినతిపత్రాలు అందజేశామని, ప్రస్తుతం ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు.టీటీడీ అనుమతి రాకముందే విగ్రహ ప్రతిష్ఠకు తేదీలు ప్రకటించడం ప్రభుత్వాన్ని, టీటీడీని ఇబ్బందులకు గురిచేస్తుందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే, యాదవ సంఘాలు, యువత, మహిళలతో సంప్రదింపులు జరిపిన అనంతరం తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం తిరుమలలో శరభయ్య యాదవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుందనే విశ్వాసం వ్యక్తం చేసిన ఆయన, ఈ అంశాన్ని వివాదాస్పదం చేయకుండా అందరూ సహకరించాలని కోరారు. అలాగే తిరుపతిలో నిర్మాణంలో ఉన్న యాదవ్ భవన్‌కు యాదవ యువత, దాతలు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

## గుడ్లవల్లేరు పీఎస్‌కు "మెయిల్ క్రిష్ణారెడ్డి" బోలెరా బహూకరణ...



గుడ్లవల్లేరు:జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి) కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్) కింద గుడ్లవల్లేరు పోలీస్‌స్టేషన్‌ను మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి బోలెరా వాహనం బహూకరించారు. ఈ కార్యక్రమాన్ని మంగళవారం మచిలీపట్నంలోని మెయిల్ ప్రతినిధి కొమ్మారెడ్డి బాపిరెడ్డి చేతుల మీదుగా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడుకు అందించారు. శాంతి భద్రతలను, ప్రజారక్షణ కాపాడుతూ, అకుంఠిత దీక్షతో విధులు నిర్వహిస్తున్న గుడ్లవల్లేరు మండల పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను సురక్షితంగా ఉంచడంలో ప్రధాన భూమిక పోషిస్తున్న గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్‌కు తమ సంస్థ రూ.13లక్షల విలువ గలిగిన బొలెరో వాహనాన్ని బహుకరించినట్లు బాపిరెడ్డి పేర్కొన్నారు. నూతనంగా బహకరించిన వాహనాన్ని జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో బాపిరెడ్డితో కలిసి ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ప్రారంభించారు. తమ పోలీసు శాఖకు వాహన సేవ అందించిన మెయిల్ క్రిష్ణారెడ్డికి కష్ణాజిల్లా పోలీస్ శాఖ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా ఎంఆర్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం

### పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 61వ జన్మదిన వేడుకలు



జగ్గయ్యపేట జులై 7 (వార్తప్రభ) నియోజకవర్గం ఇంచార్జీ చింతిరాల గోపి మాదిగ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 32వ ఆవిర్భావ దినోత్సవం మరియు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 61వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు స్థానిక అడ్వకేట్ పారా రామారావు సహకారంతో బ్రెడ్, పండ్లు పంపిణీ చేసి మానవతా సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత 32 సంవత్సరాలుగా ఎంఆర్పీ ఆర్ పి ఎస్ ఉద్యమం మాదిగలతో పాటు అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం నిరంతర పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాజ్యాంగబద్ధ హక్కులు పూర్తిగా సాధించే వరకు ఉద్యమం మరింత ఉధృతంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు.అలాగే సామాజిక సేవ, ప్రజా చైతన్యం, ఉద్యమ స్ఫూర్తి కలిసినప్పుడే సమానత్వ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొంటూ, యువత ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు అన్నేపాక కాంతారావు మాదిగ, జగ్గయ్యపేట మండల అధ్యక్షుడు అమ్మనబోయిన రారాజు మాదిగ, వత్సవాయి మండల అధ్యక్షుడు తోళ్ల రవి మాదిగ, మల్లెల కొండ మాదిగ, అన్నేపాక దుర్గ మహేశ్వర్, కుక్కల సుదర్శన్, వేల్పుల నాగేశ్వరరావు, నిమ్మది శామ్యూల్, గంగిపోగు రమేష్, ప్రొద్దుటూరు రాజశేఖర్, ఇరుగు రవీంద్ర, వల్లభదాస్ తిరుపతిరావు, కోట ప్రభుజి, అడ్వకేట్ ఆలేటి కిషోర్, మారేపల్లి నాగేంద్రం, ఉపెల్లి ప్రసన్న, యేసుపోగు నాగేశ్వరరావు, మాడుగుల నాగేశ్వరరావు, వెంకటరత్నం, కన్నమల శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.